అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్గిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 247 | 18-10-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

- ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు
- గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా



2 లో..

తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటు చేసు కుంటున్నాయి. తా జాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్ని కలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు.

## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

- అయినా తనను పక్కన పెడుతున్న పార్టీ
- మరోమారు అక్కసు వెళ్లగక్కిన రాజగోపాల్



2 లో..

మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి సొంతపార్టీపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను కాపాడేందుకు తన ఆస్తులు అమ్ము కున్నానని, కానీ పార్టీ తనను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి, అతని కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు.

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

- ఆశన్న సహా 208 మంది మావోల లొంగుబాటు
- భారీగా ఆయుధాలు అప్పగింత
- వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం



2 లో..

మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపో యారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు.

## బంద్ ఫర్ జస్టిస్..నేడు రాష్ట్ర బంద్

- బిసి సంఘాలకు అన్ని పార్టీల మద్దతు
- బిజెపి లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు

2






## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

- బిల్లును అడ్డుకోవడం వల్లనే బిసి బంద్
- బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే
- దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి
- బిజెపిని డిమాండ
- చేసిన డిప్యూటి సిఎం భట్టి

వివరాలు 2 లో..

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలి సారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కుల గణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు.





## రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

### ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైడ్రా మరో భూమికి విముక్తి కలిగించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది.



ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని గతంలో ప్రభుత్వం భావించింది. మరోవైపు అశోక్ సింగ్ అనే వ్యక్తి దీన్ని తన భూమిగా చెబుతున్నాడు. ఈక్రమంలో సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ భూమిలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించారు. అయినా అశోక్ సింగ్ స్థలాన్ని ఖాళీ చేయడంలేదు. మరోవైపు ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడ్డాడు. అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, శాహినాయత్‌గంజ్ పోలీసు స్టేషన్లలో 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క ÷–రమంలో హైడ్రా అక్కడ కూల్చివేతలు చేపట్టి, భూమిని స్వాధీనం చేసుకుంది.

## బిసి బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ

### ర్యాలీలో పాల్గొన్న కృష్ణయ్య, కోదండరామ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీసీ రిజర్వేషన్ల పరిరక్షణెళి ధ్యేయంగా ఈనెల 18న తెలంగాణ బంద్‌కు బీసీ సంఘాల ఐకాస పిలుపుని చ్చింది. ఈ నేపథ్యంలో బంద్‌కు మద్దతుగా అఖిల పక్ష, బీసీ సంఘాలు హైదరాబాద్‌లో ముందస్తు సంఘీభావ ర్యాలీ నిర్వహించాయి. బషీరాబాగ్ కూడలి నుంచి ట్యాంక్ బండ్‌పై ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. బీసీ ఐకాస చైర్మన్ ఆర్.కృష్ణయ్య, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు కోదండరాం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ అద్దంకి ద యాకర్, బీసీ ఐకాస వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీని



వాస్ గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట సవరణ చేయాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. జనాభాలో సగభాగానికి పైన ఉన్న బీసీలకు తప్పకుండా రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

## ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ

### హైకోర్టుకు వివరించిన ఇసి తరఫు లాయర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది విద్యాసాగర్ హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ సురేందర్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని గత విచారణ సందర్భంగా ఆదేశించినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం రిజర్వేషన్లను మరోసారి ఖరారు చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ కూడా రాశామని.. సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయం చెప్పడానికి 3 వారాల సమయం కావాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టును కోరారు.



2 లో..

## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

### ఆర్ . కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి

:బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటిం చారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు.



2 లో..

## నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్

యూసుఫ్ గూడ నుంచి భారీ ర్యాలీతో రాక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, వివేక్

# బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

## బిల్లును అడ్డుకోవడం వల్లనే బిసి బంద్

## బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే

## దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

## బిజెపిని డిమాండ చేసిన డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం. సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. సింగరేణి ఖమ్మం జిల్లా నుండే మొదలైందని.. ఇక్కడ మొదలై రాష్ట్రం అంతటా వ్యాపించిందన్నారు. సింగరేణి కార్మికులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దీపావళి శుభాకాంక్షలు తెలిరు.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

## ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు

## గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల పక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

# ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

## అయినా తనను పక్కన పెడుతున్న పార్టీ

## మరోమారు అక్కసు వెళ్లగక్కిన రాజగోపాల్

నల్లగొండ, అక్షరకలం ప్రతినిధి

మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంతపార్టీపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను కాపాడేందుకు తన ఆస్తులు అమ్ముకున్నానని, కానీ పార్టీ తనను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి, అతని కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. తనను మాత్రం పక్కన పెట్టారని మండిపడ్డారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన నన్ను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నాయకులు అడ్డుకుంటున్నారని చెప్పారు. ఎక్సైజ్ నిబంధనలకు తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే సొంత నిబంధనలు ఖరారు చేయడం మునుగోడు నియోజకవర్గంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిబంధనల పేరుతో జారీ చేసిన అంశాలపై సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. దీనిపై ఆయన స్పందిస్తూ కేవలం ప్రజలకు మేలు చేసేందుకే అని అన్నారు. నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాలంటే షరతులు పాటించాలని హుకుం జారీ చేశారు. షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని,వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించారు . మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వ్యక్తులు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే పెట్టాలని,వైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దన్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దని , లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదని పేర్కొన్నారు. ఈ రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని పేర్కొన్నారు.

# లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

## ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు

## భారీగా ఆయుధాలు అప్పగింత

## వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం

రాయపూర్, అక్షరకలం ప్రతినిధి

మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు.

# బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

## ఆర్ . కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

:బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

# బంద్ ఫర్ జస్టిస్..నేడు రాష్ట్ర బంద్

## బిసి సంఘాలకు అన్ని పార్టీల మద్దతు

## బిజెపి లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బంద్ ఫర్ జస్టిస్ పేరుతో18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, లెఫ్ పార్టీలు కూడా బంద్ మద్దతు ఇచ్చాయి. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆవేదనను తెలియచేయాలని ఆర్ .కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఇప్పటికే అన్ని పార్టీలను నేరుగా కలిసి కోరారు. బిసి బంద్‌కు అందరి మద్దతు ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్




గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. రేపటి బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని ఉద్ఘాటించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరారని పేర్కొన్నారు కాంగ్రెస్ డెడికేషన్ కమిషన్ పెట్టి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేశామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలని ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి బీసీ బంద్‌కి మద్దతు కోరారని గుర్తుచేశారు. ఆర్. కృష్ణయ్యపై గురుత్వర బాధ్యత ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్. కృష్ణయ్య తెలంగాణలో చేసే ప్రయత్నం ఢిల్లీలో కూడా చేయాలని కోరారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లని ఆర్. కృష్ణయ్య ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించాలని సూచించారు. తాము కూడా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వారితో కలిసి ఢిల్లీకి వచ్చి ప్రధాని మోదీని, రాష్ట్రపతిని కలుస్తామని తెలిపారు. కాంగ్రెస్ బీసీ కులగణన చేసి, 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. బీసీలకు న్యాయం చేసి బీజేపీ క్రెడిట్ తీసుకున్న తమకు నష్టం లేదని చెప్పుకొచ్చారు. కేబినెట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లుకి ఆమోదం తెలిపి గవర్నర్‌కి పంపించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ అంశంపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ చర్చిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వాతంత్రం ఉంటుందని ఉద్ఘాటించారు. అప్పుడప్పుడూ సమస్యలు వస్తాయని.. అవి సద్దుమనుగుతాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో నియంత పాలన ఉండదని.. సమస్యలన్నీ సద్దుమనుగుతాయని తెలిపారు. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలేనని, టీ కప్పులో తుఫాన్ లాంటివేనని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్

## యూసుఫ్ గూడ నుంచి భారీ ర్యాలీతో రాక

## కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, వివేక్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్. ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ త్రోబాల్ అసోషియేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్ యాదవ్ కొనసాగుతున్నారు. ఈ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఎంఐఎం మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

# బిసి రిజర్వేషన్ల కోసం ఆంధ్రాలో జెఎసి

## బిసి బిల్లుపై మోడీతో బాబు మాట్లాడాలి

## 26న మరోమారు సమావేశమై జెఎసి ఏర్పాటుకు నిర్ణయం

విజయవాడ, అక్షరకలం ప్రతినిధి

పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్‌లో జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల కోసం పోరాటం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ కుల సంఘాలు భేటీ అయ్యాయి. డాక్టర్ ఎన్. మారేష్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నేతలు, ప్రతినిధులు శుక్రవారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న అన్ని బీసీ కుల సంఘాలు కలసి జేఏసీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం బీసీ బిల్లుతోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని కోరారు. టీడీపీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదగాలన్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు బీసీ బిల్లుపై దృష్టి సారించాలని వినతి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతామన్నారు. చంద్రబాబు బీసీలపై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఓబీసీల గుండెల్లో చిరస్థాయిగా చంద్రబాబు మిగిలిపోతారని తెలిపారు. బీసీ బిల్లు కోసం యుద్ధాలు అక్కర్లేదని.. లక్షల కోట్ల బ్జడెట్లో అవసరం లేదన్నారు. జనాభాపరంగా బీసీలకు రావాల్సిన వాటా కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో దశలు వారీగా పార్లమెంటులో బీసీ బిల్లు సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్ మారేష్ పేర్కొన్నారు.

## వృద్దురాలిని మోసం చేసి 35లక్షలు మాయం

హైదరాబాద్,

డిజిటల్ యుగం కావడంతో దొంగలు.. సైబర్ కేటుగాళ్ల అవతారం ఎత్తారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాల సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా మన అకౌంట్లను ఖాళీ చేస్తున్నారు. చదువుకున్న వాళ్లు, వృద్ధులు, మహిళలు, యువకులు ఇలా అన్ని వర్గాల వారిని సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు. 'మీ కొడుక్కి ప్రమాదం జరిగిందంటూ' తాజాగా ఓ మహిళ నుంచి లక్షల్లో డబ్బులను సైబర్ నేరగాళ్లు కాజేశారు. హైదరాబాద్ నగరంలో 61 ఏళ్ల వృద్ధురాలు నివాసం ఉంటుంది. ఆమె కొడుకు లండన్ నగరంలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో తాజాగా స్టీవ్ అనే వ్యక్తి ఆ పెద్దావిడకు వాట్సాప్ కాల్ చేశాడు. తాను లండన్ లో వైద్యుడిగా పని చేస్తున్నాను అంటూ పరిచయం చేసుకున్నాడు. లండన్ విమానాశ్రయంలో ఆమె కుమారుడికి ప్రమాదం జరిగిందని, తలకు బలమైన గాయమైందని సైబర్ నేరగాళ్లు చెప్పారు. అంతేకాక లగేజ్ మిస్ అవ్వడంతో ఎలాంటి ఐడెంటిటీ లేదని, ఆసుపత్రిలో వైద్యులు చేర్చుకోవట్లేదని చెప్పిన నేరగాళ్లు ఆమెను భయపెట్టారు. దీంతో ఎలాగైనా తన కుమారుడికి చికిత్స అందించాలని విడతల వారీగా రూ. 35.23లక్షలు వృద్ధురాలు ఆ కేటుగాళ్లకు పంపింది. తన కొడుకు ఎలా ఉన్నాడో చూసేందుకు ఫొటో, వీడియో పంపించాలని కోరగా.. కాల్ చేసిన వ్యక్తి అందుకు ఒప్పుకోలేదు. అనుమానం వచ్చిన బాధితురాలు కుమారుడి నెంబర్ కు కాల్ చేసింది. తాను క్షేమంగా ఉన్నానని, ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పడంతో మోసపోయానని గ్రహించిన వృద్ధురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# దీపావళి ముందురోజు ధనత్రయోదశి

### బంగారం వెండి కొనుగోళ్లపై ఉత్తరాదిలో నమ్మిక



న్యూఢిల్లీ,

ధంతేరస్... దీపావళి పండుగకు ముందు త్రయోదశి నాడు వస్తుంది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు ధంతేరస్ పర్వదినం జరుపుకుంటారు. అందుకే ధంతేరస్‌ను ధనత్రయోదశి అని కూడా పిలుస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 18న శనివారం ధంతేరస్ వచ్చింది. ధంతేరస్‌తోనే దీపావళి పండుగ వేడుకలు మొదలవుతాయి. ఐదు రోజుల పాటు సాగుతాయి. అంతేకాదు.. దీపావళికి ముందు వచ్చే ఈ త్రయోదశిని ధంతేరస్.. ధన త్రయోదశి.. చోటీ దీపావళి అంటారు. ఇక ధంతేరస్‌ను ధనలక్ష్మిని ఆరాధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూజించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుందన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొనుగోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ధనత్రయోది రోజున కొంచెంకానీ బంగారం, వెండి కొనుగోలు చేస్తుంటారు ప్రజలు. ఇక వ్యాపారులు కొత్త ఒప్పందాలు చేసుకోవాలన్నా, నూతన వ్యాపార లావాదేవీలకు శ్రీకారం చుట్టాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా 'ధన్‌తేరస్' అనువైన రోజగా భావిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ధంతేరస్‌ను 'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుగా భావిస్తారు. ధన త్రయోదశి అంటే సంపద, శ్రేయస్సు పెంచే త్రయోదశి అని అర్థం. ధంతేరస్ నాడు ధన్వంతరికి, కుబేరుడితోపాటు లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. దేవదానవులు సముద్ర మధనం చేస్తున్న వేళ.. ధన్వంతరి భగవానుడి చేతిలో కలశంతో దర్శనం ఆచ్చారని అంతా నమ్ముతారు. మరి కొన్ని చోట్ల అపమృత్యు నివారణ కోసం దీపాలను వెలిగించడం సంప్రదాయం. ధనత్రయోదశినే కొన్ని ప్రాంతాల్లో 'యమ త్రయోదశి' అని కూడా పిలుస్తారు. ఈ రోజున సాయంత్రం భక్తులందరూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇంటి చుట్టూ దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. ఈ పూజలో భాగంగా గోధుమ, పెసలు, మినుములు, కందులు, బార్లీ .. మొదలైన వాటిని అమ్మవారికి సమర్పిస్తారు. అలాగే అపమృత్యు నివారణ కోసం నూనెతో దీపం వెలిగిస్తారు. దీనినే 'యమదీపం' అని కూడా అంటారు. దంతేరస్ నాడు బంగారం, వెండి.. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తే కలిసిరావడంతోపాటు శుభప్రదం అని చెబుతారు. ఇది సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఈ రోజు ఏం కొనుగోలు చేసినా రెట్టింపవుతుందని విశ్వాసం. అందుకే ఈ పర్వదినం నాడు బంగారం, వెండితోపాటుగా ఇంట్లోకి అవసరమైన ఇతర వస్తువులను కూడా కొనుగోలు చేస్తారు. బంగారం, వెండి వస్తువులతోపాటు వెండి లక్ష్మి, గణేశుడి విగ్రహాలను కొనుగోలు చేయవచ్చు. చీపురును లక్ష్మీదేవి రూపంగా పరిగణిస్తారు. ఈ రోజు చీపురు కొనడంతో పేదరికం, కష్టాలు, అనారోగ్య సమస్యలతోపాటు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని ప్రతీతి. వాహనం కొనడం కూడా శ్రేయస్కరమే. అయితే పెరుగుతున్న బంగారం, వెండిలతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.

# భగ్గుమంటున్న బంగారం ధరలు

### అందనంతగా రోజురోజుకూ పెరుగుదల


### ఏకంగా 3వేలు పెరిగిన తులం బంగారం ధర

హైదరాబాద్

బంగారం భగభగమండుతోంది. సామాన్యులను ఊరిస్తున్న పుత్తడి సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ.1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోంది. ధనత్రయోదశి కి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఒక్కరోజే



ఏకంగా రూ.3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ.1.35 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ.1,81,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు, ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా-అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు. అంతేకాదు, ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఆరోజు బంగారం కొనుగోళ్లు ఊపందుకుంటాయి. ఇది కూడా ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.



# కాంగ్రెస్‌లో కరుగుతున్న కొండ

### ఏకాకిని చేసే ప్రయత్నాలు మొదలు

### వరుస ఘటనలే నిదర్శనమంటున్న పరిశీలకులు



వరంగల్,

వరంగల్ కాంగ్రెస్‌లో రాజకీయ కుంపటి రగులుతూనే ఉంది. వరుసగా జరుగుతున్న పరిణామాలు మరింత రోత పుట్టిస్తున్నాయి. తాజా పరిణామాల వెనక ఉన్నది సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డేనని కొండా సురేఖ కుమార్తె సుస్మిత ఆరోపించారు. తమపై రెడ్డికులాల ఆధిపత్యం రుద్దుస్తోందని ఆమె ఘాటుగానే వ్యాఖ్యానించారు. వీరంతా కలసి తమ కుటుంబాన్ని టార్గెట్ చేశారని మండుతున్నారు. తమది కాంగ్రెస్ రక్తమని చెప్పుకుంటున్న కొండా సురేఖ మధ్యలో కొన్ని సంవత్సరాలు మాత్రం బీఆర్ఎస్‌లో కొనసాగారు. ఈ క్రమంలో టీడీపీలో పనిచేసి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు తమను టార్గెట్ చేశారని కొండా సురేఖ ఆరోపిస్తున్నారు. వీరికి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్ని విధాలా సహకరిస్తున్నారని గాంధీభవన్ వేదికగా ఆరోపించారు. ఇదే విషయమై అప్పటి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ప్రస్తుత ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ వరకు, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ నుంచి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే వరకు ఫిర్యాదు చేస్తూ వచ్చారు. మరోవైపు, కొండా సురేఖ, కొండా మురళీధర్‌రావుకు వ్యతిరేకంగా కూడా ఫిర్యాదులు కొనసాగుతున్నాయి. నిత్యం వార్తల్లో ఉండటం, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, తమది మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ అని చెప్పడం, గల్లీ నుంచి ఢిల్లీ దాకా పరిచయాలు ఉండడం, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ పేరుపెట్టి పిలిచే నాయకురాలిగా పేరు తెచ్చుకోవడంతోపాటు, చెప్పినట్టు వినరనే కారణంతో కొండా దంపతులను రేవంత్‌రెడ్డి టార్గెట్ చేశారని వీరు ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి నటుడు నాగార్జున అంశంలోనే సురేఖపై వేటు తప్పదన్న వార్తలు వినిపించాయి. అప్పట్లో ఆమెను తప్పించాల్సిందేనని వైరివర్గం అధిష్ఠానానికి ఫిర్యాదు కూడా చేసింది. ఈ ఫిర్యాదుల వెనక కూడా రెడ్డి సామాజికవర్గమే ఉన్నదని, రేవంత్‌రెడ్డి అండ చూసుకుని తమను వేధిస్తున్నారని అప్పట్లో కొండా దంపతులు ఆరోపించారు. ఇక గనులు వ్యవహారానికి వస్తే .. అక్రమాల నేపథ్యంలో దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి రూ.300 కోట్ల జరిమానా విధిస్తూ రాష్ట్ర పర్యావరణ శాఖ నోటీసులు పంపింది. ఆ నోటీసులతో బిత్తరపోయిన కంపెనీ యాజమాన్యం పలువురు ప్రభుత్వ పెద్దల వద్ద మొరపెట్టుకున్నట్టు సమాచారం. దీంతో బంతి తన కోర్టులోకి వచ్చిందని నిర్ధారించుకున్న ఓఎస్డీ సుమంత్.. కంపెనీ యాజమాన్యంతో బేరసారాలు చేసినట్టు చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో జరిగిన వ సూళ్ల, పంపకాల తేడాతో వ్యవహారం రచ్చకెక్కినట్టు చెప్తున్నారు. తాజా పరిణామాలపై సురేఖ కూతురు సుస్మిత సెల్ఫీవీడియో ద్వారా అందించిన వివరాలతో తీగ లాగితే హుజూర్‌నగర్‌లోని సున్నపురాయి నిక్షేపాల డొంక కదులుతున్నదని స్పష్టమవుతున్నది. కేసీఆర్ ప్రభుత్వ హయాం లో ఇదే అంశంపై ఫిర్యాదులు రావడంతో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తు జరిపారు. సుల్తాన్‌పూర్ రిజర్వు ఫారెస్టులో ఎన్‌సీఎల్ అనుమతికి మించి సున్నపురాయి నిక్షేపాలను తవ్వుతున్నట్టు దర్యాప్తులో తేలింది. ఆ నివేదికలోని సిఫారసు మేరకు రాష్ట్ర గనులు, భూ గర్భ శాఖ 2021లోనే ఆ కంపెనీకి రూ.91.42 కోట్ల జరిమానా కూడా విధించింది. అయితే తాజా ఈ-టెండర్లలో ఎన్‌సీఎల్ సరిగ్గా ఇదే బ్లాకుకు బిడ్ దాఖలు చేసి మైనింగ్ లీజు దక్కించుకోవడం గమనార్హం. కానీ మిగిలిన రెండు బ్లాకుల జోలికి వెళ్లలేదు. గనుల వ్యవహారంలో రూ.1500 కోట్ల స్కాం జరిగిందని వెంటక్ రెడ్డి అనే వ్యక్తి పేర్కొన్నారు. దీనిపై అతను సమాచారశాఖ ద్వారా ఫిర్యాదు చేస్తే... ఆ ఫిర్యాదును రాష్ట్ర గనుల శాఖకు పంపినట్టు సమాధానం ఇచ్చి చేతులు దులుపుకొన్నది. మొత్తంగా ఇప్పుడు పార్టీలో కొండా సురేఖ ఏకాకి అయ్యారనే అంటున్నారు. రాజకీయంగా ఆమెను ఒంటరి చేశారని అంటున్నారు.

# అఫ్గాన్, భరత్‌లతో ఏకకాలంలో యుద్ధం చేస్తాం

### మరోమారు మాటలు తూలిన పాక్ రక్షణ మంత్రి



ఇస్లామాబాద్,

ఆపరేషన్ సిందూర్‌లో చావుదెబ్బతిన్నా పాక్ బుద్ధి మారడం లేదు. ప్రేలాపనలు ఆగడగం లేదు. అఫ్గాన్‌తో సరిహద్దే సమస్య, భారత్‌కు అఫ్గాన్ చేరువ కావడాన్ని పాక్ జీర్ణించుకోవడం లేదు. అవసరమైతే ఈ రెండు దేశాలతో ఏకకాలంలో యుద్ధం చేస్తామని మరోమారు పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాటలు తూలారు. ఈ రకంగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనకు దిగింది. అఫ్గానిస్థాన్ మనకు దగ్గరవడం జీర్ణించుకోలేక అక్కసు వెళ్లగక్కుతోంది. సరిహద్దు వెంట భారత్ డర్టీ గేమ్స్ ఆడేందుకు అవకాశాలున్నాయని దాయాది రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ నోటికొచ్చినట్లు వ్యాఖ్యలు చేశారు. తాలిబన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు నెలకొన్న వేళ..ఖ్వాజా ఆసిఫ్ ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్‌తో కూడా సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రమైతే ఎలా? అని మంత్రికి ప్రశ్న ఎదురుకాగా...అవును.. దానిని కొట్టిపారేయలేం. ద్విముఖ యుద్ధానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉంది. అందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి. వాటి గురించి నేను చర్చించను అని చెప్పనంటూ భారత్ గురించి నోరుపారేసుకున్నారు. అలాగే తమ దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ శరణార్థులను లక్ష్యంగా చేసుకున్నారు. వారివల్ల పాక్‌కు ఎలాంటి ఉపయోగం లేకపోగా.. వారు ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారు. పాక్‌లో అక్రమంగా నివసిస్తోన్న వారిని గుర్తిస్తున్నాం. వారు వెంటనే మా దేశాన్ని వీడాలని వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాలు పలుచోట్ల పరస్పరం దాడులకు దిగిన సంగతి తెలిసిందే. దాంతో ఇరు వైపులా ప్రాణనష్టం సంభవించింది. పాక్ పై దాడులు ప్రారంభమైనపుడు అఫ్గాన్ విదేశాంగ మంత్రి దిల్లీలోనే ఉన్నారని, భారత ఆదేశాల మేరకే తమపై దాడులు జరిగాయని పాక్ ఆరోపిస్తోంది. భారత్ తరఫున అఫ్గానిస్థాన్ తమపై పరోక్షయుద్ధం చేస్తోందని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఆరోపణలు చేశారు. వీటికి భారత్ ప్రభుత్వం గట్టిగా కౌంటర్ ఇచ్చింది. పాక్ ఉగ్రవాద సంస్థలకు ఆతిథ్యమిచ్చి వారి కార్యకలాపాలను ప్రోత్సహిస్తోంది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగువారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటు. అఫ్గానిస్థాన్ తన సొంత భూభాగాలపై సార్వభౌమత్వాన్ని చెలాయించడం పాక్‌కు కోపం తెప్పిస్తోందని భారత విదేశాంగశాఖ మండిపడింది.

# సోషల్ మీడిలో రక్షణశాఖ ఫోటోలు

అనకాపలి

రక్షణశాఖకు సంబంధించిన ఫొటోలు గానీ వీడియోలు గానీ బయట పెట్టడం నేరం. అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటారు. అనకాపల్లికి చెందిన ఓ వ్యక్తి రక్షణశాఖకు సంబంధించిన కొన్ని ఫొటోలు, వీడియోలు ఏకంగా సోషల్ మీడియాలో పెడుతున్నాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురంకు చెందిన బి రవి(36) ఐటిఐ పూర్తి చేసి డాక్ యార్డ్ షిప్ బిల్డింగ్ వద్ద కాంట్రాక్టర్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. సబ్ మెరైన్, యుద్ధ నౌకలు, తూర్పు నావిక దళానికి చెందిన ఫొటోలను వెబ్ సైట్ లో పెడుతున్నాడు. నేవి ఇంటెలిజెన్స్ అధికారులకు ఈ విషయం తెలిసింది. దీంతో రవిని వాళ్లు అదుపులోకి తీసుకున్నారు. రవిని మల్కాపురం పోలీసులుకు నావెల్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్పగించారు. మల్కాపురం సిఐ గొల గాని అప్పారావు ఈ కేసును విచారిస్తున్నారు. పాకిస్థాన్ పై ఆపరేషన్ సింధూర్ తర్వాత రక్షణ

# గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

### తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం

### 2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం

### భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం

వాషింగ్టన్,

ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ



రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి. పెరోల్ ఫీజుపై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్నిరకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. వీసా లేదా ఇతర అధికారిక పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించడానికి, ఉండటానికి పెరోల్ అనేది తాత్కాలిక అనుమతి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే దీనిపై విదేశీయులను అమెరికాలోకి అనుమతిస్తారు. ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ-పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు. ఈ తరహా ఆంక్షలపై ఎన్నారైలు మండిపడుతున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# తాయిలాలకు లొంగితే అంతే సంగతులు !

**ఎన్నికల ముందు హామీలు ఇచ్చే వారిని ప్రజలు నమ్మడం మానేస్తే ప్రజాస్వామ్యం బోలపేతం అవుతుంది. అంతెందుకు అసలు నాయకుల హామీలను పట్టించుకోవద్దు. ప్రజలు ఈ విషయంలో చైతన్యం పొందాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీల హామీలను దరిచేరకుండా చూసుకోవాలి. రాజకీయ నాయకులు హామీలు ఇవ్వడం కాదు..ప్రజలు తమ ఎజెండాను నాయకుల ముందు ఉంచాలి. గ్రామాల వారీగా ప్రజలే ఎజెండా విధించాలి. రోడ్లు వేస్తారా లేదా అడగాలి. మంచినీటి సరఫరా చేస్తారా లేదా నిలదీయాలి. ఇలాంటి సమస్యల ను ఏ గ్రామానికి ఆ గ్రామ ప్రజలే గుర్తించి నాయకులకు ఎజెండా నిర్దేశించాలి. కిలోరూపాయి బియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు వంటి వాటికి లొంగితే అంతే సంగతులు. అలా చేసి అధికారంలోకి వచ్చిన నేతలు రాష్ట్రాలను లూటీ చేసేస్తున్నారు.అందుకు తెలుగు రాష్ట్రాలు పక్కా ఉదాహరణ అని చెప్పవచ్చు. బీహార్‌లో పదేళ్లుగా అటుఇటుగా ఎన్‌డిఎ ప్రభుత్వమే నడుస్తోంది. నితీశ్ కుమార్ సిఎంగా పెద్దగా మార్పులకు శ్రీకారం చుట్టింది లేదు. అంతుకుముందు లాలూ ప్రసాద్ యాదవ్ కూడా కుటుంబ సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. లాలూ లేదా, నితీశ్ కుమార్‌లు పెద్దగా బీహార్‌లో ప్రభావితం చేసేంతగా పాలన సాగించలేదు.**

ఉత్తరాది రాష్ట్రాల్లో బీహార్ మొదటి నుండి రాజకీయంగా అత్యంత చురుకుగా ఉండే రాష్ట్రంగా గుర్తింపు పొందింది. బీహార్ ఓ రకంగా కళింగ రాజ్యంగా చెప్పుకోవాలి. పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని మౌర్యులు పాలించారు. ఆర్య చాణక్యుడు అక్కడే ఉండేవారు. నలంద విశ్వవిద్యా లంయం ఒకప్పుడు ప్రపంచానికి మార్గం చూపింది. ఇలాంటి నేల బీహార్‌లో ఇప్పుడు అరాచకం సాగుతోంది. ఇకపోతే రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన నేల అది. అక్కడ చోటుచేసుకునే పరిణామాలు అనేక సందర్భాలలో దేశ వ్యాప్తంగా ప్రభావం చూపాయి. దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేశాయి. బీహార్‌కు చెందిన జయప్రకాశ్ నారాయణ్ జనతా పార్టీని స్థాపించి దేశ రాజకీయాలను మలుపు తిప్పారు. ఈ నేపథ్యంలోనే అక్కడ జరగనున్న ఎన్నికలు ఆ రాష్ట్రానికే కాకుండా దేశానికే కీలకంగా మారాయి. మరోమారు ఎన్‌డిఎ అధికారం కోసం ఎత్తులు వేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బీహార్‌లో అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ కూటమి ఎన్నో అడ్డదారులు తొక్కుతోంది. హడావిడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్)తో ఎన్నికల కమిషన్ స్వతంత్రత ప్రశ్నార్థకం గా మారింది. పెద్దఎత్తున ఓట్ చోరీ ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటికి జవాబు ఇచ్చి, సందేహాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల కమిషన్ (ఇసి) గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలపై దాడికి దిగుతోంది. అయితే బంగ్లా



చొరబాటు దారుల సమస్య కూడా తీవ్రంగా ఉంది. ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న నిరసనల మధ్యే తుది జాబితాను, ఎన్నికల షెడ్యూల్‌ను ఇసి విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం 243 మంది సభ్యులుగల బీహార్ శాసనసభకు నవంబర్ 6, 11 తేదీలలో పోలింగ్ జరగనుంది. 14వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు. మరోవైపు ఇసి విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాపై కూడా దుమారం రేగుతోంది. ఈ జాబితాలోని చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందచేయడంతో పాటు, వాటిని క్షేత్రస్థాయి వరకు ప్రదర్శించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. ఇకపోతే ఓట్ల తొలగింపు ఆరోపణలు చేస్తున్న రాహుల్ సక్రమంగా రుజువు చేయలేక పోయారు. సుప్రీం కూడా తొలగించిన ఓట్లకు సంబంధించి రుజువులతో అఫిడవిట్ వేయాలని సూచించినా వెనక్కి పోయింది. మరోవైపు ఎన్‌డిఎ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న నితిష్ కుమార్ ఇప్పటికే 9 సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పదోసారి కూడా ఆ పదవిని ఆయన ఆశిస్తున్నారు. బిజెపి నేతలు ఆ విషయాన్ని తేల్చకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలకు మాత్రం నితీష్‌ను పూర్తి బాధ్యుడిని చేస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఓటర్లను మభ్య పెట్టే కుతంత్రాలకు తెరతీస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ తరహా విన్యాసాలు మరింత జోరందుకోనున్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి కేవలం 0.2 శాతం ఓట్ల ఆధికత్యతను మాత్రమే సాధించింది. దీంతో త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతి ఓటు కీలకంగా మారనుంది. అదే సమయంలో ప్రతిపక్షాల మధ్య గరిష్ట స్థాయిలో ఐక్యత పెరగాల్సి ఉంది. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న తప్పులు మరోసారి జరగకుండా చూసుకోవడంతో పాటు, ప్రజలకు నమ్మకం ఇయ్యవలసిన బాధ్యత ప్రతిపక్షాలదే! అయితే అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు విన్యాసాలు చేస్తున్నాయి. తాజాగా 7.42 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఈ క్రమంలో బీహార్ అభివృద్ధికి ఏం చేస్తారన్న దానిపై రాజకీయ పార్టీల్లో స్పష్టత లేదు. కేవలం ఓట్లు కొల్లగొట్టి అధికారం దక్కించుకోవడం అందరిపనిగా మారింది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నేతల కుయుక్తులను గమనించాలి. తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలి. తాయిలాలు ఆశపడితే మరో ఐదేళ్లు లొంగిపోవాల్సి ఉంటుందని గుర్తించాలి.

## డిసిసి అధ్యక్ష పదవి ఎంపికపై కొనసాగుతున్న అభిప్రాయ సేకరణ

**డిసిసి పదవిని గుమ్మల మోహన్ రెడ్డికే ఇవ్వాలి**

**ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రెటరీ బిస్వరంజన్ మహంతికి వినతుల వినతులవెల్లువ**

**అక్షరకలం నల్గొండ**

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపికపై అభిప్రాయ సేకరణ కొనసాగుతుంది. ఏఐసిసి మాజీ జనరల్ సెక్రెటరీ, పరిశీలకులు బిశ్వరంజన్ మహంతి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పార్టీ శ్రేణులతో అభిప్రాయ సేకరణ నిర్వహించారు. పలువురు సీనియర్ నాయకులను, పార్టీ



అనుబంధ సంఘ సంఘాల నేతలను వ్యక్తిగతంగా కలిసి అభిప్రాయ సేకరణ కోరగా పలువురు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని గుమ్మల మోహన్ రెడ్డికి ఇవ్వాలని కోరారు. శుక్రవారం నల్గొండలో బిశ్వరంజన్ మహంతిని వ్యక్తిగతంగా కలవడంతో పాటు ఓబిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ పాదం అనిల్ కుమార్, జిల్లా పాస్టర్స్ అండ్ క్రిస్టియన్ అసోసియేషన్ నల్గొండ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, వివిధ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడైన నల్గొండ మాజీ జెడ్పిటిసి, ఉమ్మడి నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డికి డిసిసి పదవి ఇస్తే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత పట్టిష్టపడుతుందని, పార్టీకి న్యాయం చేస్తాడని, తెలిపారు. గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా ఉంటూ నిబద్ధతగా పనిచేస్తున్నాడని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గుమ్మల మోహన్ రెడ్డి కీలక పాత్ర పోషించాడని అన్నారు. పార్టీలు మారకుండా కాంగ్రెస్ పార్టీకి గౌరవం తెచ్చే విధంగా పనిచేశాడని ఏఐసీసీ సెక్రెటరీ మహంతికి వివరించారు.వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు ముక్కెర శ్రీనివాస్ యాదవ్, కట్ట అనంతరెడ్డి, నాంపల్లి నరసింహ, నాంపల్లి భాగ్య, మాజీ కౌన్సిలర్ జూలకంటి శ్రీనివాస్, ప్రీతి ప్రశాంత్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ నాయకులు కెవిఆర్ సతీష్, బోరిగం రంజిత్, బొడ్డుపల్లి రాజేష్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం రైతులను ఇబ్బంది పెట్టవద్దు

**ఐకెపి కేంద్ర సిబ్బందికి కడియం హెచ్చరిక**

**జనగామ,**

రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే రైతులను.. కేంద్ర నిర్వాహకులు ఇబ్బంది పెడితే సహించేది లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో వారికి సహాయంగా ఉండి తగిన విధంగా చేయూత ఇవ్వాలన్నారు. నమిలిగొండలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్య ఉన్నా రైతులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం- రైతు ప్రభుత్వమని దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ ఏడాది నుంచి ధాన్యం డబ్బులతో పాటు బోనస్ కూడా అందించడానికి ప్రభుత్వం అద్భుతమైన నిర్ణయం తీసుకుందని కొనియాడారు. ధాన్యం కొనుగోలు ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రైతులకు మద్దతు ధరలు ఇవ్వడం, పూర్తి ధాన్యం కొనడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు.

## రోగులకు భరోసా కల్పించండి: ఎమ్మెల్యే

**చేవెళ్ల,**

రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వైద్యం చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వైద్యులకు సూచించారు. చికిత్సకు వచ్చిన వారికి భరోసా కల్పించాలని అన్నారు. వారికి మనోధైర్యం ముఖ్యమని అన్నారు. గురువారం ఆయన తాండూరు జిల్లా ఆసుపత్రి, నర్సింగ్ విద్యార్థుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులన్నీ తిరిగి రోగులతో మాట్లాడారు. వైద్యులు సమయపాలన పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఎదుర్కొంటున్న నీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని వైద్య సిబ్బంది ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యల పరిష్కారానికి పక్షం రోజుల్లోగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ పర్యవేక్షణలో వినయ్ కుమార్, ఆర్ఎంవో ఆనంద్ గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మిర్చియార్డులో కలెక్టర్ పరిశీలన

**మిర్చి కొనుగోళ్లపై ఆరా**

**గుంటూరు,**

రైతుల శ్రేయస్సుకు సహకరించి కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. గుంటూరు మిర్చి యార్డులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి గురువారం పర్యటించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలు పరిశీలించారు. రైతు నుండి ఎగుమతిదారు వరకు జరిగే ప్రక్రియను వారు స్వయంగా తనిఖీ చేశారు.బిడ్డింగ్ రూమ్ ను పరిశీలించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలను మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్ ఛార్జ్ సుబ్రహ్మణ్యం, వ్యాపారులు వివరించారు. మిర్చి యార్డులో రైతులు స్వయంగా విక్రయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 415 మంది ట్రేడర్లు ఉన్నారని తెలిపారు. మార్కెట్ ధరకు అనుగుణంగా ఎగుమతి ధరలు ఉంటాయని వివరించారు. పంట కాలంలో రెండు లక్షల బస్తాల వరకు సరుకు వస్తుందని, మిగిలిన కాలంలో యాభై వేల బస్తాల వరకు వస్తాయని చెప్పారు. చైనా, థాయిలాండ్, కొలంబో, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయన్నారు. తేజ రకం ఎగుమతుల్లో ప్రధానమైనది పేర్కొన్నారు. 334, 341 రకం స్థానిక వినియోగానికి ఉపయోగిస్తారని తెలిపారు. గత ఏడాది దిగుబడులు ఎక్కువగా ఉండటం, నాణ్యత కొంత మేర తక్కువగా ఉండటం వలన ధరలు తక్కువగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎ. చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ సేవింగ్స్‌పై అవగాహనా ర్యాలీ

**పల్నాడు,**

'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'లో భాగంగా వాణిజ్య పన్నుల శాఖ, పల్నాడు జిల్లా రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వాహనాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. నరసరావుపేట పట్టణ పురవీధుల్లో భారీ ఎత్తున ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, కార్లు, సరకు రవాణా వాహనాలతో ర్యాలీ చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామారావు, నరసరావుపేట మండల నోడల్ అధికారి పున్నరెడ్డి, పల్నాడు జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై దీపావళి శోభ

**19న ధనత్రయోదశిన శ్రీమహాలక్ష్మియాగం**

**నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఇవో**

**విజయవాడ,**

విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం దీపావళి శోభను సంతరించుకుంది. ఈ నెల 19వ తేదీన ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం, 20వ తేదీన దీపావళి సందర్భంగా శ్రీ ధనలక్ష్మి పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం అనంతరం రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ కవాట బంధనం చేస్తున్నట్లు ఇవో వివరించారు. కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరుగుతున్నట్లు వెల్లడించారు.ఈ నెల 23వ తేదీన గాజుల అలంకారంలో దర్శనమివ్వనున్నారు దుర్గమ్మ. ఈ నేపథ్యంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు. నూతన క్యాలెండర్‌ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవానీ దీక్షా విరమణల షెడ్యూల్ విడుదల చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి దుర్గమ్మ మండల దీక్షాధారణలు ప్రారంభం అవుతాయని తెలిపారు. నవంబర్ 21వ తేదీ నుంచి దుర్గమ్మ అర్థమండల దీక్షా ధారణలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. డిసెంబర్ 4న కలశజ్యోతి ఉత్సవం, డిసెంబర్11 నుంచి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణలు ఉంటాయని వివరించారు. ఐదురోజుల పాటు భవానీ దీక్షా విరమణలు జరగనున్నాయని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 15వ తేదీన ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, భవానీ దీక్ష విరమణలు ముగింపు ఉంటుందని తెలిపారు. భవానీ దీక్షా విరమణల సందర్భంగా డిసెంబరు 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దేవస్థానంలో జరిగే అన్ని ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.

## జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

**కర్నూలు,**

జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్‌డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడించారు.. ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం - షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

## తిరుగలేని శక్తిగా భారత్ అభివృద్ధి

**కర్నూలు,**

ప్రధాని మోదీ భారత్‌ను తిరుగులేని శక్తిగా మారుస్తున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగసభలో లోకేశ్ ప్రసంగించారు. పలు సినిమాల్లోని డైలాగులు చెబుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. 'పహల్గాం దాడి తర్వాత 'నమో' దెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరిగింది. అమెరికా సుంకాలు పెంచితే పెద్ద దేశాలే వణికిపోయాయి. కానీ, నమో స్టైలే వేరు. పేద, మధ్యతరగతి ప్రజలపై జీఎస్టీ భారం తగ్గించారు. దసరా-దీపావళి కలిసి వస్తే ఎలా ఉంటుంది. అలాంటి పండగను దేశ ప్రజలకు అందించారని లోకేశ్ తెలిపారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన ఉయ్యాలవాడ పుట్టిన నేల అని.. కర్నూలు ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు అని చెప్పుకొచ్చారు. మన నమో అంటే విక్టరీ.. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే అని అన్నారు. గుజరాత్ సీఎంగా.. దేశ ప్రధానిగా 25 ఏళ్లు పూర్తి చేస్తుకున్నారని తెలిపారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీది అంటూ మంత్రి కొనియాడారు. మోదీ కొట్టిన దెబ్బకు పాక్ దిమ్మ తిరిగిందన్నారు. ట్రాంప్ టారిఫ్స్‌తో పలు దేశాలు వణికినా మోదీ బెదరలేదని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు సూపర్ సేవింగ్ అయ్యిందన్నారు. పేద ప్రజల చిరునవ్వే మోదీకి పండుగన్నారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీదే అని వెల్లడించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్




# చేతులెత్తేస్తే మన పని అయిపోయినట్లే!

### నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే ఓడిపోతావు

### విరాట్ కోహ్లీ సంచలన ట్వీట్..

భారత సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అక్టోబర్ 16న ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టిన కొద్దిసేపటికే తన %శ% అకౌంట్‌లో ఒక సీక్రెట్ మెసేజ్ పోస్ట్ చేశారు. సాధారణంగా వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి ఇష్టపడని కోహ్లీ చేసిన ఈ పోస్ట్ ఆయన వన్డే భవిష్యత్తుపై ఊహాగానాలకు దారి తీసింది. 2027 ప్రపంచకప్‌లో ఆడతారా లేదా అనే ప్రశ్నలు ఎదురవుతున్న నేపథ్యంలో కోహ్లీ "నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే, నువ్వు నిజంగా ఓడిపోతావు" అంటూ పోస్ట్ చేశారు.కోహ్లీ చేసిన ఈ ట్వీట్ వెంటనే వైరల్‌గా మారింది. ఈ మాటల వెనుక ఉన్న అసలు అర్థం ఏమిటని అభిమానులు, నెటిజన్లు చర్చించుకోవడం



మొదలుపెట్టారు. ఇది తనపై విమర్శలు చేసేవారికి, రిటైర్మెంట్ గురించి మాట్లాడేవారికి కోహ్లీ ఇచ్చిన సమాధానమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరిద్దరి రీఎంట్రీ పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారి తీశాయి. వెస్టిండీస్‌తో సిరీస్ ముగిసిన తర్వాత గంభీర్ మాట్లాడుతూ.. "వారు (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ) క్వాలిటీ ప్లేయర్లు. వారి అనుభవం చాలా విలువైనది. 2027 ప్రపంచకప్‌కు ఇంకా రెండున్నర సంవత్సరాలు ఉన్నందున, ప్రజెంట్



పరిస్థితుల మీద దృష్టి పెట్టడం ముఖ్యం. కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఆటగాళ్లు, వారి రాక జట్టుకు పెద్ద బూస్ట్ అవుతుంది. ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం కావాలని కోరుకుంటున్నా, ముఖ్యంగా ఆస్ట్రేలియాలో జట్టు అద్భుతమైన ప్రదర్శన చేయాలి" అని అన్నారు. గంభీర్ వ్యాఖ్యల తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌లో రోహిత్, కోహ్లీ పేలవంగా ఆడితే, వారిని వన్డే జట్టు నుంచి తప్పిస్తారేమో అనే ఊహాగానాలు మొదలయ్యాయి. దీనికి ప్రతిగానే కోహ్లీ పోరాటం చేయకుండా తగ్గేది లేదంటూ ఈ పోస్ట్ చేశారని అభిమానులు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటన సీనియర్ క్రికెటర్ల కెరీర్‌ను ప్రభావితం చేసిన చరిత్ర ఉంది. గతంలో రోహిత్, కోహ్లీ ఆస్ట్రేలియాలో బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ ఆడటానికి వచ్చినప్పుడు, ఆ పర్యటన తర్వాతే ఇద్దరూ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు.చివరిసారిగా కోహ్లీ భారత జట్టు కోసం ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. ఆ టోర్నమెంట్‌లో కఠినమైన పిచ్‌లపై కూడా కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును అన్ని గ్రూప్–స్టేజ్ మ్యాచ్‌లలో విజయతీరాలకు చేర్చాడు. 2025లో ఆస్ట్రేలియా టూర్ తర్వాత కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడమే కాకుండా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున తన మొదటి ఐపీఎల్ టైటిల్‌ను కూడా గెలుచుకోవడం విశేషం.



# గణనీయంగా తగ్గిన ఐపీఎల్ బ్రాండ్ విలువ

### గత ఏడాది కంటే 8 శాతం మేర పతనం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్ అన్న విషయం తెలిసిందే. బీసీసీఐ ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డుగా ఎదగడానికి ఈ లీగ్ ప్రధాన కారణం. 2008లో ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఐపీఎల్ కొత్త శిఖరాలను అధిరోహిస్తూ వస్తోంది. అయితే, ప్రతి సంవత్సరం కొత్త శిఖరాలను తాకుతున్న ఈ టీ20 లీగ్ ఖ్యాతికి తాజాగా వచ్చిన ఒక నివేదికతో పెద్ద దెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. గత ఏడాది కంటే ఐపీఎల్ బ్రాండ్ విలువ గణనీయంగా తగ్గింది.ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్‌గా



ఉన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ బ్రాండ్ విలువలో ఈ ఏడాది భారీగా క్షీణత నమోదైంది. గత సంవత్సరం కంటే ఈసారి ఏకంగా 8 శాతం మేర బ్రాండ్ విలువ తగ్గింది. గత సంవత్సరం ఐపీఎల్ బ్రాండ్ విలువ రూ.82,700 కోట్లుగా ఉండగా, తాజాగా విడుదలైన నివేదిక ప్రకారం అది రూ.76,100 కోట్లకు పడిపోయింది. వార్షిక మూల్యాంకన నివేదికను విడుదల చేసే డీడీ అండ్ అడ్వైజరీ ప్రకారం.. ఐపీఎల్ విలువ తగ్గడం ఇది వరుసగా రెండో సంవత్సరం. 2023లో దీని విలువ రూ. 92,500 కోట్లుగా ఉండేది. ఐపీఎల్‌కు ఇంత పెద్ద ఎదురుదెబ్బ తగలడానికి రెండు ముఖ్య కారణాలు ఉన్నాయని బియాండ్ 22 యార్డ్స్ నివేదిక వెల్లడించింది.2024లో ప్రముఖ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలు డిస్నీ స్టార్, వయాకామ్ 18 విలీనం కావడంతో మీడియా హక్కుల కోసం పోటీ తగ్గింది. దీంతో ఐపీఎల్ బ్రాడ్‌కాస్టింగ్ విలువపై ప్రభావం పడింది.భారత ప్రభుత్వం ఈ ఏడాది రియల్ మనీ గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించింది. ఐపీఎల్‌కు స్పాన్సర్లుగా ఉన్న అనేక కంపెనీలు ఈ రంగానికి చెందినవే కావడంతో లీగ్ ఆదాయ వనరులకు గండి పడింది.ఈ రెండు ప్రధాన కారణాల వల్ల ఐపీఎల్ ఎకోసిస్టమ్ విలువ భారీగా పడిపోయింది. 2023లో రూ. 92,500 కోట్లుగా ఉన్న లీగ్ విలువ, ప్రస్తుతం రూ. 76,100 కోట్లకు చేరుకోవడంతో.. ఐపీఎల్ వ్యవస్థ దాదాపు రూ. 16,400 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు నివేదికలో పేర్కొన్నారు. భారత్‌లో క్రికెట్ అభిమానులకు ఐపీఎల్ ఒక పండుగలాంటిది. రెండు నెలల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో దేశం కోసం ఆడే ఆటగాళ్లు ఒకరితో ఒకరు తలపడటం ప్రత్యేకమైన ఉత్సాహాన్ని ఇస్తుంది. ఈ లీగ్ విలువ పతనం భారత క్రికెట్‌కు కాస్త ఆందోళన కలిగించే అంశమే.

# పెర్త్‌లో చరిత్ర సృష్టించనున్న రోహిత్

భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు చేరుకుంది. అక్టోబర్ 19 నుంచి ఈ పర్యటన ప్రారంభమవుతుంది. అదే రోజు పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ జరగనుంది. అయితే, ఆస్ట్రేలియాపై పర్త్‌లో జరగబోయే ఈ తొలి వన్డే మ్యాచ్ రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ బరిలోకి దిగితే, ఒక అరుదైన చరిత్రను సృష్టించబోతున్నాడు. భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా అక్టోబర్ 19న పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో జరగబోయే తొలి వన్డే మ్యాచ్ రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయి కానుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంటే, అది అతనికి 500వ అంతర్జాతీయ మ్యాచ్ అవుతుంది. 2007లో అరంగేట్రం చేసినప్పటి నుంచి రోహిత్ 67 టెస్టులు, 273 వన్డేలు, 159 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ అరుదైన మైలురాయిని అందుకోవడానికి రోహిత్ కేవలం ఒక మ్యాచ్ దూరంలో ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 500 మ్యాచ్‌లు ఆడిన ఐదో భారతీయ ఆటగాడిగా రోహిత్ శర్మ చరిత్ర సృష్టించబోతున్నాడు. ఇప్పటివరకు కేవలం నలుగురు భారత దిగ్గజాలు మాత్రమే ఈ ఘనతను సాధించారు. వారిలో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ (664 మ్యాచ్‌లు), రన్ మెషీన్ విరాట్ కోహ్లీ (550 మ్యాచ్‌లు), కెప్టెన్ కూల్ ఎంఎస్ ధోని (535 మ్యాచ్‌లు), మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ (504 మ్యాచ్‌లు). ఈ జాబితాలో చేరడం ద్వారా రోహిత్.. భారత క్రికెట్ చరిత్రలో తన స్థానాన్ని మరింత పదిలపరుచుకోనున్నాడు.ప్రపంచవ్యాప్తంగా 500 లేదా



అంతకంటే ఎక్కువ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన 10 మంది ఆటగాళ్లలో రోహిత్ శర్మ ఇప్పుడు 11వ ఆటగాడిగా చేరనున్నారు. ఈ జాబితాలో నలుగురు భారతీయ క్రికెటర్లతో పాటు, శ్రీలంకకు చెందిన దిగ్గజాలు మాహేల జయవర్ధనే (652), కుమార్ సంగక్కర (594), సనత్ జయసూర్య (586), ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ (560), పాకిస్తాన్ షాహిద్ అఫ్రిది (524), దక్షిణాఫ్రికాకు చెందిన జాక్వెస్ కలిస్ (519) ఉన్నారు. ఈ క్లబ్‌లో శ్రీలంక నుంచి అత్యధికంగా ముగ్గురు ఆటగాళ్లు ఉండగా, భారత్ నుంచి ఐదో ఆటగాడిగా రోహిత్ స్థానం దక్కించుకోనున్నాడు. తన 500వ మ్యాచ్ ఆడటానికి ముందు రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌లో గణాంకాలు చాలా పవర్ఫుల్?గా ఉన్నాయి. ఇప్పటివరకు 499 మ్యాచ్‌లలో అన్ని ఫార్మాట్లలో కలిపి మొత్తం 50 సెంచరీలతో 19,700 పరుగులు చేశాడు.

# పెర్త్?లో ఎవరికి బెర్త్?

### ఎవరు బెంచ్‌కే పరిమితం?

### గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్?

### యశస్వి జైస్వాల్‌కు నిరాశేనా?

### 19న ఆస్ట్రేలియాతో తొలి వన్డే

భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ అక్టోబర్ 19న పర్త్‌లో జరగనుంది. దాదాపు 9 నెలల తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరు ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. ఈ సిరీస్‌కు రోహిత్ శర్మ కెప్టెన్‌గా లేరు. టెస్ట్ తర్వాత వన్డేలకు కూడా శుభ్‌మన్ గిల్?ను కెప్టెన్‌గా నియమించారు. గిల్ సారథ్యంలో తొలి వన్డేకు భారత్ ప్లేయింగ్ ఎలెవన్ దాదాపు ఖరారైంది. పెర్త్?లో ఎవరికి అవకాశం దక్కుతుంది, ఎవరు బెంచ్‌కే పరిమితం కానున్నారు. తొలి వన్డేలో శుభ్‌మన్ గిల్,



రోహిత్ శర్మ ఓపెనింగ్ చేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. దీని కారణంగా యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్‌కు తొలి మ్యాచ్‌లో చోటు దక్కకపోవచ్చు. రోహిత్ తన చివరి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడి, 76 పరుగుల మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. నంబర్ 3 స్థానంలో స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఆడటం పక్కా. కోహ్లీ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత ఇదే. ఆస్ట్రేలియాలోని బౌన్సీ పిచ్‌లపై కోహ్లీ బ్యాట్ పరుగులు చేసే అవకాశం ఉంది. కోహ్లీ వన్డే రికార్డు విషయానికి వస్తే, 302 మ్యాచ్‌లలో 14,181 పరుగులు చేశాడు. మరో 54 పరుగులు చేస్తే, వన్డే ఇంటర్నేషనల్స్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కుమార్ సంగక్కరను వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరుకుంటాడు. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ వచ్చే అవకాశం ఉంది, ఆయన మిడిల్ ఆర్డర్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్. అయ్యర్ 70 వన్డేలలో 2,845 పరుగులు చేశాడు. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఆడే అవకాశం ఉంది, ఆయన ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయవచ్చు. దీంతో ధ్రువ్ జురెల్‌ను తొలి వన్డేకు బెంచ్‌కే పరిమితం చేసే అవకాశం ఉంది. ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి ఆరో స్థానంలో



ఆడవచ్చు. అతను డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడగలడు, అంతేకాక స్పిన్, పేస్ బౌలింగ్‌ను కూడా సమర్థవంతంగా ఎదుర్కొని మీడియం పేస్ పార్ట్–టైమ్ బౌలింగ్ కూడా చేయగలడు.స్పిన్నర్లుగా అక్షర్ పటేల్, కులదీప్ యాదవ్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అక్షర్ దూకుడైన బ్యాటింగ్ కూడా చేయగలడు. కుల్దీప్ యాదవ్ ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాబట్టి వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కకపోవచ్చు. పేస్ బౌలర్లుగా మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఆడవచ్చు. పర్త్ పిచ్‌పై సిరాజ్ ప్రభావవంతంగా ఉండే అవకాశం ఉంది. హర్షిత్ రాణాకు తొలి వన్డేలో చోటు దక్కకపోవచ్చు.

**తొలి వన్డేకు టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్:**

రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ



# నల్లారిబ్బన్లు ధరించి విధులు నిర్వహించిన సివిల్ కాంట్రాక్టు కార్మికులు

**మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 17 అక్షర కలం ప్రతినిధి:-**



మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సివిక్ కాంటాక్ట్ కార్మికులకు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు చేయాల్సిన పని వేళలను అధికారులు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మార్చడానికి వ్యతిరేకిస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికులు నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ ఎస్సీ కేఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాలుగా మందమర్రి సివిల్ సెక్షన్ లో కార్మికులు ఉదయం 7 గంటల నుండి 3 గంటల వరకు పనులు నిర్వహించేవారు. కానీ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కార్మికుల అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పని వేళలు మార్చడమంటే కార్మికులను శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి గురి చేయడమే అవుతుంది. దీనివల్ల కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడతాయి. కార్మికుల వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వాటికి దూరం కావల్సి వస్తుంది. కార్మికుల హక్కులకు తూట్లు పొడిచే విధంగా అధికారులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, కార్మికులు మానసికంగా, ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ముందుకు వెళ్లుతుంది. కాబట్టి అధికారులు సానుకూలంగా స్పందించి పని వేళల మార్పుపై పునరాలోచన చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా కోరుకుంటున్నామని, లేనియెడల కార్మికులందరినీ ఐక్యం చేసి ఆందోళన ,పోరాటాలకు సైతం సిద్ధమైతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీకెఎస్- సిఐటియు ఫిట్ కమిటీ కార్యదర్శి ఏ. వెంకటేష్, ఉపాధ్యక్షులు జే. సతీష్, ఈ. శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు బీ. సదానందం, ఎం. శ్రీనివాస్, నాయకులు శివకుమార్, యం. తిరుపతి, రాజన్న, సందీప్, బాలరాజు, రమేష్, సాగర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యం, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.**

**మక్తల్ లో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన మంత్రులు రాజనర్సింహ, వాకిటి శ్రీహరి.**

**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్: 17.**



తెలంగాణ రాష్ట్రంలో ప్రమాణాలతో కూడిన విద్య,మెరుగైన వైద్యం, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సాంకేతిక శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గత ప్రభుత్వ హయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకి సన్నబియ్యం,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాలకు అతీతంగా మంజూరు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మక్తల్ మండల పరిధిలోని సంగం బండ ( దివంగత చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్) రిజర్వాయర్ తో పాటు మక్తల్ పట్టణంలోని పెద్ద చెరువు మిని ట్యాంక్ బండ్ లో చేప పిల్లలను మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తో కలిసి విడుదల చేశారు. తరువాత రూ.377 లక్షల వ్యయంతో మక్తల్ మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేసి వన మహోత్సవంలో భాగంగా మినీ ట్యాంక్ బండ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు దామోదర రాజనర్సింహ,వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంలో 100 శాతం రాయితీతో 26 వేల చెరువుల్లో 88 కోట్ల చేపపిల్లలు,10 కోట్ల రొయ్య పిల్లలను "ఉచితంగా పంపిణీ" చేస్తున్నట్లు వెల్లడించారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాళ్ళతో తనకు అవినాభావ సంబంధం ఉందని, తమ ప్రాంతాలు సంగారెడ్డి,జోగిపేట, సదాశివ పేట లలో ఆ సామాజిక వర్గానికి చెందిన వాళ్లు చాలా ఉన్నారన్నారు. బీసీ సమాజంలో నాయకత్వం ఎదగాలని, తద్వారా వెనకబడ్డ కులాలకు బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందుతుందన్నారు. ఎస్సీ సామాజిక వర్గాల 30 ఏళ్ల పోరాటానికి చరమగీతం పడి వారి వర్గీకరణ కల నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ అని, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. బీసీ సమాజంలో నూటికి నూరు శాతం కమిట్మెంట్ ఉన్న నాయకుడు వాకిటి శ్రీహరి అని ముదిరాజ్ కులంలో పుట్టిన శ్రీహరి ఆ జాతికే గర్వకారణం అని కొనియాడారు.

# బీసీ బిల్లుకు బిజెపి మోకాళ్ల అడ్డు

**అక్షర కలం/ కారేపల్లి:**



బీసీ 42శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అడ్డుకోవటాన్ని నిరసిస్తూ శుక్రవారం సీపీఐ(ఎం) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో కేంద్రనిరసించారతీరును నిరసించారు. ఈ సందర్భంగా తలారి దేవ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ 42 శాతం బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటుందని జనగణన పూర్తి చేసి బీసీ కులాల జనాభాసంఖ్యకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం ప్రవేశపెట్టిందని అందుకు బిఆర్ఎస్ బిజెపి అన్ని పక్షాలు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు గవర్నర్ ఆమోదం పెండింగ్లో పెట్టి అటు కేంద్ర ప్రభుత్వం బిందువుని పాస్ చేయకుండా ఉద్దేశపూర్వకంగానే ఆప్ చేసి అందుకు తమ కారణం కాదన్నట్లు నటిస్తుందని గవర్నర్లు కేంద్ర బిజెపి ప్రభుత్వ వాదులుగావ అపవాదించ పడుతున్నారని బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణం 42% బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సర్వేనెంబర్ 364 లో గల ప్రభుత్వ భూమిని గుర్తించాలని వినతి

**మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 17 అక్షర కలం ప్రతినిధి:-**



మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 364 లో గల ఎకరం 30 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించి, స్వాధీన పరుచుకోవాలని,మంచిర్యాల ఐ డి ఓ సి ప్రాంగణంలో గల మంచిర్యాల జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్( ఏడి) వద్లూరి శ్రీనివాస్ కి శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. గతంలో ఇదే అంశంపై మందమర్రి తహసిల్దార్ కి పలుమార్లు వినతి పత్రం సమర్పించినప్పటికీ పట్టించుకున్న దాఖలు లేవన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేసి లక్షల రూపాయలు అర్జిస్తున్నప్పటికీ మందమర్రి తహసిల్దార్ కి చీమకుట్టినట్టు లేదన్నారు, జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఎన్ కన్వెన్షన్ ఫామ్ హౌస్ అక్రమ నిర్మాణమా, లేదా సక్రమ నిర్మాణమా తేల్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలి:



**హైదరాబాద్: అక్టోబర్ 17,( అక్షర కలం):**

రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. తెలంగాణలో మత్తు పదార్థాల వ్యసనాన్ని పూర్తిగా అరికట్టాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యం ఉంటేనే ఈ లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనపై పోరులో పోలీసు, ఆరోగ్యశాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ మేరకు ఇరు డిపార్ట్మెంట్ల ఉన్నతాధికారులతో మంత్రి శుక్రవారం సెక్రటేరియట్‌లో సమీక్ష చేశారు. ఈ సమావేశంలో టీ ఏ ఎన్ బీ ( తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ) డైరెక్టర్ సందీప్ శాండిల్య, హెల్త్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ నరేంద్ర కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, టీఏఎన్‌బీ ఎస్పీ రూపేశ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్, డాక్టర్ అనిత, న్యాయ శాఖ అడిషనల్ సెక్రటరీ సునీత తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల గురించి సందీప్ శాండిల్య మంత్రికి వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటైన వారిని గుర్తించి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తున్నామని, ఆ తర్వాత వారిని డీఅడిక్షన్ సెంటర్లకు తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసలు అయినవారిని గుర్తించేందుకు ఆరోగ్యశాఖ సహకారం తీసుకుంటున్నామన్నారు.

# క్రీడా విభాగంలో విశిష్ట సేవలు అందించిన బీసురుకు మల్లే నరసింహ కు గౌరవ డాక్టరేట్ పట్టా:

**హైదరాబాద్: అక్టోబర్ 16,**




( అక్షర కలం): క్రీడా విభాగంలో విశిష్ట సేవలు అందించిన ఆల్ ఇండియా మాస్టర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ సభ్యుడు డిఫెన్స్ క్రీడా అధికారి బీసురుకు మల్లే నరసింహా కు కాంబిజి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పట్టాను తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ కమిషనర్ సభ్యుడు ప్రొఫెసర్ ఎల్.బీ.లక్ష్మీకాంత రాథోడ్, ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆఫ్ దీ డిపార్ట్మెంటల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ తదితర ప్రముఖుల చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆల్ ఇండియా డిఫెన్స్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ లో వరుసగా 15 సార్లు పథకాలను చే చిక్కించుకొని అడ్వాన్స్ స్పోర్ట్స్ థెరపీ స్కూల్ ఆఫ్ లండన్ లో కూడా పథకాన్ని సాధించాడు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన అడ్వాన్స్ స్పోర్ట్స్ స్పోర్ట్స్ థెపిస్ట్ లో ఉత్తమ స్థాయిలో రాణించారు. డిఫెన్స్ క్రీడాకారులకు అనే మేలుకోవలు నేర్పిస్తూ వాలని క్రీడల్లో రాణించే విధంగా సేవలందిస్తున్న ఆయన సేవలను అందరూ కొనియాడారు.

# సాక్షి పై కక్షసాధింపు చర్యలు వెంటనే ఆపాలి

**ముక్తకంఠంతో ఖండించిన జర్నలిస్ట్ సంఘాల నేతలు**

**అక్రమ కేసులను ఖండిస్తూ జర్నలిస్ట్ ల ర్యాలీ, నిరసన**

**అక్షరకలం నల్లగొండ**

ఏపీలో చంద్రబాబు ప్రభుత్వ అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న సాక్షి మీడియాపై దాడులు, కక్షసాధింపు చర్యలు వెంటనే ఆపాలని జర్నలిస్ట్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్లో జర్నలిస్ట్ లు ఏపీ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పిస్తూ నిరసన, ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం నిజాలను నిర్భయంగా రాసే సాక్షి మీడియాపై జర్నలిస్టు ల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేసులు ఎత్తివేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే (143) జిల్లా అధ్యక్షుడు




గుండగోని జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిజాలు రాసే సాక్షి మీడియాను అణగదొక్కాలని చూస్తూ అక్రమ కేసులు పెడుతే సహించబోమన్నారు. అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, లేకుంటే అన్ని జర్నలిస్ట్ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యెరెడ్ల చంద్రశేఖర్రెడ్డి, వంగాల శ్రీనివాస్డ్ రెడ్డి మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం మీడియా స్వేచ్ఛను హరించే విధంగా, నచ్చని మీడియా పై అక్రమ కేసులు పెడుతుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం నకిలీ మద్యం కేసులో నిజాలను వెలికితీయకుండా సాక్షి మీడియా పై కేసులు పెడితే జర్నలిస్ట్ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఇంచార్జి చింతకింది గణేష్, సాక్షి టీవీ ప్రతినిధి పాశం అశోక్ రెడ్డి, నమస్తే తెలంగాణ బ్యూరో ఇంచార్జి మర్రి మహేందర్రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ లు అశ్వాక్, మీసాల శ్రీనివాస్, మనం స్టాఫర్ సయ్యద్, జీ తెలుగు ప్రతినిధి సల్వాది జానయ్య, జర్నలిస్ట్ లు లింగయ్యగౌడ్, కృష్ణ, దశరథ, ఎం. రాంప్రసాద్, ఐబీసీ గిరి, మధు, వినోద్, సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్, కెమెరామెన్ బత్తుల శ్రీనివాస్ గౌడ్, ఫోటో జర్నలిస్ట్ లు కంది శ్రీనివాసప్రసాద్, ఆకాశ్, వెంకన్న, ఏడీవీటీ సిబ్బంది వెంకట్ రెడ్డి, జానకిరాములు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ లలో విద్యార్థుల చేరికపై ఆంక్షలా.?

**అక్షరకలం నల్గొండ**



సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో 100కు మించి విద్యార్థుల సంఖ్య ఉండరాదంటు ఆంక్షలు విధించడం తగదని నల్లగొండ సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని కేవీపీస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ స్పందించి చదువుకునే ప్రతి విద్యార్థులకు %బాజ% వసతి గృహాల్లో వసతి కల్పించాలని కోరారు. దళిత విద్యార్థుల ను చదువుకు దూరం చేస్తున్న ఎస్సి డిడి తన వైఖరి మార్చుకోవాలని అన్నారు.

# విషయ అవగాహన లో విద్యార్థులకు ప్రయోగ పద్ధతి చాలా కీలకం : ఎంఈఓ

**చిట్యాల: అక్షర కలం, ప్రతినిధి**


విద్యార్థులకు చదువు విషయంలో పరిజ్ఞానం పొందాలంటే ప్రాజెక్టు పనుల ద్వారా విద్యార్థులు అర్థం చేసుకుంటారని చిట్యాల మండల విద్యాధికారి సైదా నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్న లోయోల హై స్కూల్ ఆవరణలో వివిధ సబ్జెక్టులలో అవగాహన కల్పించడానికి విద్యార్థులు శుక్రవారం రోజున తాము తయారుచేసిన దేశంలోనే ఉన్న చారిత్రక కట్టడాలు, , ఆనకట్టల , శాస్త్ర సాంకేతిక కేంద్రాల నమూనాలను ప్రదర్శించారు ఈ సందర్భంగా ఎంఈఓ



సైదా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి నమూనాల వల్ల విషయ పరిజ్ఞానంపై పూర్తి అవగాహన వస్తుందని , ప్రతి విద్యార్థి ప్రయోగాత్మకంగా విద్యను అభ్యసించడం వల్ల సబ్జెక్టుపై పూర్తి అవగాహన చేసుకోగలుగుతాడని అన్నారు ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ ఎన్ ఎఫ్ సుందర్ రాజు, ప్రిన్సిపల్ మహమ్మద్ జమురుద్దీన్, పాఠశాల డైరెక్టర్లు, కిరణ్, వెంకన్న, శ్రవణ్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు

# భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి...

**కొల్చారం, అక్టోబర్ 17 (అక్షర కలం):-**



భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కోల్చారం మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేశారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులను, భూ రికార్డులను, హాజరు పుస్తకాల్ని పరిశీలించారు.వివిధ భూ సమస్యలతో తహసీల్దార్ కార్యాలానికి వచ్చిన భూ బాధితులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.భూ సమస్యలతో వచ్చిన ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారాన్ని సూచించాలన్నారు. భూ సమస్యల వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ చారి , డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్ , ఆర్ ఐ ప్రభాకర్ స్థానిక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**వలిగొండ అక్టోబర్ 17**

అక్షరకలం:రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని,స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో వలిగొండ పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, మండల పరిధిలోని మాందాపురం,నాతాళ్ళగూడెం, అక్కంపల్లి,లింగరాజుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి,వారి అభ్యున్నతికి బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు వెళుతుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు.ధాన్యం కొనుగోళ్లు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఇటీవల కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు అధైర్యపడవద్దని,రైతులు మధ్య దళారీలకు ధాన్యం అమ్ముకొని నష్టపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా అధికారి రోజారాణి,డీఆర్డీఏ పిడి నాగిరెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, ఎంపిడిఓ జలంధర్ రెడ్డి,తహశీల్దార్ దశరథ, అంజనీదేవి,సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ బాలమణి,ఏపిఎం అంజయ్య,మార్కెట్ చైర్మెన్ భీమ నాయక్,వాకిటి అనంత రెడ్డి,పాశం సత్తిరెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి,కొండూరు భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.







# ఎల్లమ్మ ప్రాజెక్ట్ ఇప్పుడు మ్యూజిక్ డైరెక్టర్ చెంతకి.

టాలీవుడ్‌లో రెండు సంవత్సరాలుగా చర్చల్లో ఉన్న ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ' మరోసారి వార్తల్లో నిలిచింది. 'బలగం' చిత్రంతో దర్శకుడిగా సూపర్ హిట్ అందుకున్న వేణు యెల్దండి ఈ సినిమాను డైరెక్ట్ చేయబోతున్నారు. అయితే ప్రాజెక్ట్ ప్రకటించి దాదాపు రెండేళ్లు గడిచినా ఇప్పటికీ పట్టాలెక్కలేదు. 'బలగం'తో పెద్ద విజయం సాధించిన తర్వాత వేణు రెండో సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చాలా మంది నిర్మాతలు అడ్వాన్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, వేణు మాత్రం తన గురువు దిల్ రాజు బ్యానర్‌లోనే ఈ సినిమా చేయాలని నిర్ణయించుకున్నారు. 'ఎల్లమ్మ' కథ సిద్ధమైనా హీరో మాత్రం ఇప్పటివరకు ఫిక్స్ కాలేదు. మొదట ఈ సినిమాను నానితో చేయాలని నిర్మాతలు అనుకున్నారు. కానీ ఇతర కమిట్మెంట్స్ కారణంగా నాని ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత నితిన్ పేరు వినిపించింది. ఓ దశలో అధికారిక ప్రకటన కూడా వచ్చింది. అయితే 'తమ్ముడు' ఫలితం ఆశించినంతగా రాకపోవడంతో, బడ్జెట్ ఇష్యూల కారణంగా నితిన్ కూడా ప్రాజెక్ట్ నుంచి వైదొలిగినట్లు టాక్ వచ్చింది. తరువాత బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పేరు వినిపించింది, కానీ అది కూడా కేవలం రూమర్‌గానే మిగిలిపోయింది. ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాకు హీరోగా ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (%ఋూ%) ను తీసుకోవాలని ఆలోచిస్తున్నారట. వేణు యెల్దండి దర్శకత్వంలో, దిల్ రాజు నిర్మాణంలో డీఎస్పీ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి.







# గోపిగాళ్ల గోవా ట్రిప్

అజిత్ మోహన్, రాజు శివరాత్రి, క్యాంప్ శశి, సాయికుమార్, పవన్ రమేశ్, మోనిక బుసం ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'గోపి గాళ్ల గోవా ట్రిప్'. రోహిత్, శశి దర్శకులు. రాస్తా ఫిల్మ్స్, ఔరా ఉలిస్ ఆర్ట్స్, అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్, అవంతి సినిమా సంస్థలన్నీ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. దర్శకులు సాయిరాజేశ్, వెంకటేశ్ మహా, రూపక్ ముఖ్య అతిథులుగా హాజరై ట్రైలర్‌ని లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. ఇదొక రోడ్ ట్రావెల్ ఫిల్మ్ అనీ, అందర్నీ ఆకట్టుకుంటుందని దర్శకులు తెలిపారు. ఇంకా చిత్రబృందం అంతా మాట్లాడారు. ఈ చిత్రానికి సంగీతం: రవి

# ఈసారి అంచనా తప్పదు!

సినీ ప్రయాణాన్ని తాను పరిపూర్ణంగా ఆస్వాదిస్తున్నానని, జయపజయాల గురించి ఆలోచించకుండా నటిగా పరిణితి చెందడంపైనే దృష్టి పెట్టానని చెప్పింది పూజాహెగ్డే. దక్షిణాదిలో అగ్రనాయికగా పేరు తెచ్చుకున్న ఈ భామకు గత కొన్నేళ్లుగా వరుస పరాజయాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో కెరీర్ కమ్‌బ్యాక్ సినిమా కోసం ఎదురుచూస్తున్నది. ప్రస్తుతం ఆమె చేతిలో జననాయగన్, కాంచన -4 వంటి భారీ ప్రాజెక్ట్‌లున్నాయి. ఇటీవలే పూజాహెగ్డే పుట్టినరోజుని జరుపుకుంది. ఈ సందర్భంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో కెరీర్‌పై ధీమా వ్యక్తం చేసింది. కెరీర్ ఆరంభంలోనే పరాజయాలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొన్నానని, ఆ తర్వాత వరుస విజయాలతో స్టార్‌డమ్‌ను సంపాదించుకున్నానని చెప్పింది. 'ఒక్కోసారి మనం ఎన్ని ప్రయత్నాలు చేసినా విజయాలు దక్కవు. అయితే ఫెయిల్యూర్స్‌కి నేనెప్పుడూ కుంగిపోను. ప్రస్తుతం చేస్తున్న సినిమాలపై గట్టి నమ్మకంతో ఉన్నాను. ఈసారి మాత్రం నా అంచనాలు తప్పవు.





# అన్నింటికంటే మనశ్శాంతి ముఖ్యం

హిట్లు, ఫ్లాపులు పట్టించుకోకుండా సినిమాలు చేసుకుంటూ పోతుంటారు బాలీవుడ్ సూపర్‌స్టార్ అక్షయ్‌కుమార్. ఎట్టిపరిస్థితుల్లో ఆయన నుంచి ఏడాదికి రెండుమూడు సినిమాలైతే కచ్చితంగా వస్తుంటాయి. ఆ విధంగా తన అభిమానులకు చేరువగా ఉంటారాయన. రీసెంట్‌గా ఓ సినిమా ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న అక్షయ్ తన సక్సెస్ సీక్రెట్‌ను వివరించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ మాటలు వైరల్‌గా మారియి. 'పని చేయడం మాత్రమే మన చేతిలో ఉంటుంది. ఫలితం మన చేతిలో ఉండదు. ఇది నేను ప్రగాఢంగా నమ్ముతా. నా సినిమాల జయాపజయాల గురించి అస్సలు ఆలోచించను. ఫలితం ఏదైనా పట్టించుకోను. లైఫ్‌లో డబ్బు, ఫేమ్ వీటన్నింటికంటే మించింది మనశ్శాంతి. విజయాన్నీ, డబ్బునీ తలకెక్కించుకుంటే మనశ్శాంతి లోపిస్తుంది. మనసు ప్రశాంతంగా లేనప్పుడు ఎంత సంపాదించినా, ఎన్ని విజయాలను సాధించినా వాటికి అర్థం ఉండదు.' అని చెప్పుకొచ్చారు అక్షయ్‌కుమార్. డబ్బు ప్రాధాన్యతను మీ అమ్మాయికి నేర్పిస్తారా? అని అడగ్గా.. 'అది నేర్పాల్సిన పనిలేదు. కష్టపడి సంపాదించేవాళ్లకు ఆటోమేటిగ్గా తెలిసిపోతుంది.' అన్నారు అక్షయ్.



# ట్రెండ్ సెట్ చెయ్..!

సుధీర్‌బాబు, సోనాక్షిసిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకులు. భారతీయ పౌరాణిక ఇతివృత్తాల ఆధారంగా భారీ గ్రాఫిక్ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నవంబర్ 7న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ముమ్మురం చేశారు. బుధవారం 'ట్రెండ్ సెట్ చెయ్' అనే గీతాన్ని విడుదల చేశారు. రీస్ అండ్ జైన్ కంపోజ్ చేసిన పాట యూత్‌ఫుల్ ఎనర్జీతో ఆకట్టుకుంది.శ్రీమణి తెలుగు, ఇంగ్లీష్ కలబోతగా ట్రెండీగా పాటను రాశారు. జితేందర్, రాజీవ్ రాజ్ ఆలపించారు. పబ్‌సెట్‌లో తెరకెక్కించిన ఈ పాట యూత్‌ని ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. దుష్టశక్తికి, దైవత్వానికి మధ్య జరిగిన పోరాటం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, ఇందులో హీరో సుధీర్‌బాబు లోకరక్షకుడి పాత్రలో కనిపిస్తాడని దర్శకుడు తెలిపారు. జీ స్టూడియోస్, ఎస్‌కే ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు నిర్మిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# విద్యుత్తు సీఎండి కు వినతి పత్రం ఇచ్చిన టిజియుఈఈయు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు .ఎం .ప్రసాద్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖాళీలను భర్తీ చేయాలని అర్హత కలిగిన వారందరికీ వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని విద్యుత్తు సీఎండి కు వినతి వినతి పత్రాన్ని టిజియుఈఈయు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు .ఎం .ప్రసాద్ అందించారు . కార్మిక , ఉద్యోగ , పీసు రేటు , బిల్ కలెక్టర్లు , ఎస్ పి ఎం.స్టోర్ , ఆర్టిజన్ , అన్ మేన్ కార్మికుల గూర్చి చర్చించారు . స్థానిక సమస్యలను సిఎండి దృష్టికి తీసుకెళ్లారు . ఈ సమస్యలను పరిష్కరిస్తామని సీఎండి హామీ ఇచ్చారని పేర్కొన్నారు .

# జంట హత్య కేసులో నిందుతుడికి జీవితఖైదు, 25 వేలు జరిమానా

**అక్షర కలం/ సత్తుపల్లి:**



తల్లి కొడుకుల గొంతు కోసి అమానుషంగా హత్య చేసిన ఘటనలో నిందితుడికి జీవితఖైదు, 25 వేల రూపాయలు జరిమానా విదిస్తూ.. సత్తుపల్లి ఆరోవ అదనపు జిల్లా న్యాయమూర్తి గౌరవ మారగని శ్రీనివాసరావు తీర్పు వెల్లడించారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సత్తుపల్లి పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు, ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. కేసు వివరాలు: సత్తుపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఆటో నడుపుతూ...అక్రమ సంపాదనకు అలవాటు పడిన దర్శనపు సునీల్ అలియాస్ మహేష్ (23సం)2023 జులై 31వ తేదీన సత్తుపల్లి మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన రాయల తులశమ్మ పెన్షన్ డబ్బులు కోసం సత్తుపల్లి బ్యాంక్ కు వెళ్ళి తిరిగి నారాయణపురం ఇంటికి వెళ్లేందుకు ఆటో ఆపి రూ.100 కి నారాయణపురం వెళ్లేందుకు కిరాయి మాట్లాడుకుంది. పాత సెంటర్ లోని లక్ష్మీనారాయణ జనరల్ స్టోర్ వద్ద ఆటో ఆపి కిరాణా సరుకులు, బియ్యం మూట తీసుకుని ఆటోలో బయలుదేరిందికిరాణా షాప్ లో డబ్బులు ఇచ్చేందుకు తులశమ్మ పర్సులో నుంచి డబ్బులు తీస్తుండగా రూ.500 నోట్ల కట్టను డ్రైవర్ సునీల్ గమనించాడు. ఆ నగదు రాత్రికి దొంగతనం చేయాలని పన్నాగం పన్ని, తులిశమ్మను ఆటోలో గ్రామంలోకి తీసుకువెళ్తే దొంగతనం చేశాక తనను గుర్తుపట్టే అవకాశం ఉందని భావించి, కాకర్లపల్లి క్రాస్ రోడ్ వద్ద ఆటో ఆపి తనకు కిరాయి గిట్టుబాటు కాదని, వేరే ఆటో చూసుకొని వెళ్ళమని నమ్మ బలికాడు. ఆమె అదే విధంగా మరో ఆటోలో ఇంటికి చేరింది. సునీల్ ప్లాన్ మేరకు అర్ధరాత్రి దొంగతనానికి బయలుదేరాడు. ఎవరైనా అడ్డువస్తే చంపేయాలని నిర్ణయించుకుని గడ్డి కోసే కొడవలి వెంట తీసుకువెళ్ళాడు. తులిశమ్మ ఇంటి తలుపులు గడివేయకుండా మూసి ఉండడంతో తేలిగ్గా ఇంటిలోకి ప్రవేశించాడు. ముందు గదిలో మంచం పై తులసమ్మ నిద్రిస్తుండగా, వెనక గదిలో మతిస్థిమితం లేని ఆమె కొడుకు రాయల సత్యనారాయణ మరో మంచంపై నిద్రిస్తున్నరిని గమనించి గొంతు కోసి అమానుషంగా హత్య చేశాడు. ప్రాసిక్యూషన్ తరపునఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్కె అబుల్ భాష,అప్పటి విచారణ అధికారులు ఇన్స్పెక్టర్ జె.మోహన్ బాబు, టి.శ్రీహరి,సిడిఓ వి నరేష్‌కోర్టులిజన్ ఎస్సై కె.శ్రీకాంత్,డి.నాగేశ్వర్ రావు హెచ్‌సికె శ్రీనివాస్ హెచ్‌సివీరిని సీపీ సునీల్ దత్ అభినందించారు.

# రేపు తెలంగాణ బందుకు బీసీ సంఘాల పిలుపు.



**అక్షర కలం, కొండమల్లేపల్లి.**

కొండమల్లేపల్లి మండలంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీ శనివారం రోజున తలపెట్టిన బంధు విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పాలసీతలీకరణ కేంద్రంలో బీసీ సంఘాల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీలకు అతీతంగా బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఎన్నికల ముందు కామారెడ్డిలో డిక్లేర్ చేసిన ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు బీసీలకు 42% దక్కాలంటే రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు పార్లమెంట్లో బీసీ 42 శాతం ఆమోదం పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బీసీలకు 42 శాతం అమలుకు చరవ చూపాలని లేనిపక్షంలో బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాసర్ల వెంకటేశ్వర్లు, మాడుగుల యాదగిరి, బూడిద వెంకటేష్ యాదవ్, ఎంఏ కైసర్ ఖాన్, బొడిగె శంకర్ గౌడ్, కొడిదాల వెంకటయ్య, తోటపల్లి కిరణ్, ఏరుకొండ రాము, పెద్ది శెట్టి సత్యం,చేరుపల్లి నందీశ్వర్, కోట్ల జగదీష్ పటేల్, బూడిద మల్లేష్ యాదవ్, వర్కాల పాండు, తోటపల్లి వెంకటయ్య, వరికుప్పల శ్రీను, వరికుప్పల పాండు,కుంభం యాదగిరి గౌడ్, తోటపల్లి కలమ్మ బోడ ఆంజనేయుల పాల్గొన్నారు.

# నేటి బందును విజయవంతం చేద్దాం.- బీజిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య.

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్: 17.**

నారాయణ పేట్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ భవన్ లో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిసి కుల



ప్రజాసంఘాల నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన తర్వాత ఎన్నికలను నిర్వహించాలని బీసీ దళపతి రాజ్యసభ సభ్యులు, ఆర్ కృష్ణయ్య, పిలుపుమేరకు రేపటి తెలంగాణ బంద్ లో భాగంగా నారాయణపేట జిల్లా, బంద్ కు విద్యా,వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగాబందుకు సహకరించాలని సబండ వర్గాల ప్రజలను కోరారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయదలచిన ఆశావాహులు అధిక సంఖ్యలో తరలివచ్చి రిజర్వేషన్ల సాధనకు జరుగుతున్న బీసీ ఉద్యమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు ఈశ్వరమ్మ, కె.ఎన్ పి ఎస్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మన్నెం, కేంద్ర ప్రభుత్వ సలహా న్యాయవాది రఘువీర్ యాదవ్ జిల్లా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రాము, టిడిపి పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్ , సోఫి,కులసంఘాల నాయకులు అశోక్ కుమార్, రవికుమార్, శివ ప్రసాద్, బీసీ జాగృతి సేన జిల్లా%ఓ% మండల నాయకులు గణేష్, గజలప్ప, నరేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం

## -శతాబ్ది ఉత్సవ సభకు భారీగా జన సమీకరణ -రైతు సంఘం సమావేశంలో గోవిందరావు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం : అష్టకష్టాలు పడి రైతులు పండిస్తున్న వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ఆరోపించారు. పాలకుల వైఖరి, సహకరించని ప్రకృతి - నడుమ వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా -సమితి సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో -గోవిందరావు మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఏ పంటకు కనీస మద్దతు ధర లభించ లేదని ఆరోపించారు. గతేడాది నుంచి వాణిజ్య పంటలైన -మిర్చి, పత్తి సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన తెలిపారు. ఈ ఏడాది పత్తి దిగుబడి కనిష్ట స్థాయికి పడిపోయిందని -ఎకరాకు క్వింటా నుంచి రెండు క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదన్నారు. పత్తిని సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని ఆన్లైన్ బుకింగ్ పద్ధతిని రద్దు చేయాలని క్వింటాకు రూ.10075 మద్దతు ధర చెల్లించాలని గోవిందరావు డిమాండ్ చేశారు. గతేడాది సన్న ధాన్యానికి చెల్లించాల్సిన బోనస్ ఇంత వరకు చెల్లించలేదని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బోనస్ను విడుదల చేయాలన్నారు. వరుసగా వస్తున్న ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామం యూనిట్గా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిసారి రైతాంగ జపం చేస్తున్నాయి తప్ప ఆచరణలో రైతులకు చేస్తున్నది ఏమి లేదని గోవిందరావు తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు భారీ సంఖ్యలో రైతులను సమీకరించాలని రైతు సంఘం జిల్లా సమితి -సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో రైతు సంఘ బాధ్యులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పుచ్చకాయల సుధాకర్, బాగం ప్రసాద్, మామిళ్ల సుదర్శన్రెడ్డి, అమరనేని వీరభద్రం, నల్లమోతు నర్సింహారావు, దొబ్బల పాల్గొన్నారు.

# శాస్త్రీయంగా రోగనిరోధక రహస్యమే దీపావళి పండుగ

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**



నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా దీపావళి పండుగ ను ముందస్తుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు సాంప్రదాయ దుస్తువులలో అలరించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక అమావాస్య రోజున దీపావళి పండుగను జరుపుకుంటామని, ఈ పండగలో పూర్వకాలం నుండి శాస్త్రీయ విజ్ఞానం దాగుందని తెలియజేశారు. కాలానుగుణంగా దక్షిణ భారతదేశంలో వచ్చే అంటువ్యాధులను రక్షించుకోవడానికి పూర్వకాలంలో పంచ తైలాలను ఉపయోగించి మానవాళికి అంటు వ్యాధులు రాకుండా ఈ పండుగ నివారించేదని , ఇటువంటి శాస్త్రీయ విధానం భారతదేశంలో తప్ప ఇంకా ఏ దేశంలో లేదని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 18న జరిగే బీసీ జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు.

**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్‌బీ 17**



ధన్వాడ: నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో సిపిఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలంటూ శనివారం నాడు జరిగే రాష్ట్ర బందు పిలుపుమేరకు గ్రామీణ ప్రాంతాలు ఉండే బీసీ సంఘాల సైతం బందుకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ కూడా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆయన వివరించారు. గ్రామాల్లో ఉండే వ్యాపారస్తులు అఖిలపక్షం సంఘాల నాయకులు తదితరులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కొన్ని పార్టీలు బీసీలకు మోసగిస్తున్నారని ఆయన విమర్శించారు. అధికారంలో ఉన్న బిసి ఎమ్మెల్యేలు ఎంపీలు అధికారంలో ఉండి ఢిల్లీ సైతం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలన్నారు. ఈ బీసీ రిజర్వేషన్లు కేంద్ర మంత్రుల సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ సౌకర్యం కల్పించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజా సంఘాల మద్దతు ముందుకు వెళ్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నాగరాజు, బాల నరసింహ, గోపి కథలప్ప మల్లేష్ రాములు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి బంద్ విజయవంతం చేయండి .- బీసీ నేత డా. సాయిబాబా

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్:17.**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపటి తెలంగాణ బీసీ బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు బీసీ నేతలు డాక్టర్ సాయిబాబా , బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, మాస్ లేని పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ , టిడిపి పట్టణ అధ్యక్షులు గోపాల్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సలీం, మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ్ నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ బీజేపీ నాయకులు రఘువీర్ యాదవ్ ,బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నారాయణపేట ప్రెస్ క్లబ్ లో సమావేశంలో మాట్లాడుతూ పార్టీల అతీతంగా రేపు జరగబోయే బీసీ బంద్ ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు, ప్రజలందరూ యువకులు ప్రతి ఒక్కరు బీసీ బంద్ కు సహకరించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు బీసీ రిజర్వేషన్లు 42% సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని దీంట్లో ప్రతి పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు




బోయ లక్ష్మణ్ బిసి జాగృతి సేన జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, పి డి ఎస్ యుజిల్లా అధ్యక్షులు సాయికుమార్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి, సోఫీ మజార్ అస్మాన్, మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి బి.నరసింహ, మాస్ లైన్ పార్టీ నాయకులు రఫీ పాల్గొన్నారు.

# మృత్యుంజయుడుగా ఉద్యమాలకు ఊపిరి పోసిన అమరవీడు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్...

**వరంగల్ జిల్లా, అక్టోబర్ 17( అక్షర కలం) ప్రతినిధి:**



గీసుకొండ మండలం, మచ్చపూర్ గ్రామంలోని మద్ది కాయల ఓంకార్ స్తూపం వద్ద ఓంకార్ 17వ వర్ధంతి సభకు అధ్యక్షులు కనకం సంధ్య, ముఖ్య అతిథిగా ఏం సిపిఐయు పొల్యూట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లపు ఉపేందర్ రెడ్డి, ఎం సి పి ఐ యు కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి ఓంకార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 1926 మే 12వ తేదీన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూరి గ్రామంలో మద్ది కాయల రామయ్య అనంత లక్ష్మి ల మొదటి సంతానంగా జన్మించిన కామ్రేడ్ ఓంకార్ నాటి రోజులలో దొరలకు వ్యతిరేకంగా రెడ్డి భూస్వాముల ఆధిపత్యం పెత్తందార్ల వేటి చాకిరి లేవి గల విధానంతోప్రజలు అవస్థలు పడుతున్న సహజ సిద్ధంగా తనలో ఏర్పడిన ప్రతిఘటన స్వభావానికి తోడు నాటి ఆంధ్ర మహాసభ పిలుపులు కామ్రేడ్ ఓంకార్ పై తీవ్ర ప్రభావం చూపినాయి .

# అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలి : తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ ఆడిట్ అధికారి సుధాకర్....



తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ లో పనిచేసే %జుమీ% పైలెట్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ పేద ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు . శుక్రవారం స్థానిక నాగార్జున సాగర్108 అంబులెన్స్ తనిఖీ చేసి అన్ని రకాల వైద్య పరికరాలను పరిశీలించారు. మరియు వాటి పనితీరును పరిశీలించారు మరి అన్ని రకాల మందులను గురించి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరు పట్ల మరియు పరికరాల యొక్క మెయింటినెన్స్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ మధు ,108 సిబ్బంది శంకర్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ ను సందర్శించనున్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్...

**అక్షర కలం /ప్రతినిధి :**

నాగార్జున సాగర్ లో నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ నాగార్జునసాగర్ పర్యటన నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో శుక్రవారం నాడు నాగర్జున సాగర్ లోని బిసి వెల్ఫేర్ హాస్టల్/ కళాశాల ఆవరణలోని హెలిప్యాడ్ ను పరిశీలించారు.అనంతరం గవర్నర్ బోటింగ్ , నందికొండ మ్యూజియం పర్యటన దృష్ట్యా లాంచింగ్ స్టేషన్ వద్ద బోటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.జిల్లా అధికారులతో మాట్లాడుతూ



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,అదనపు ఎస్ పి రమేష్ , డి.ఎస్.పి రాజశేఖర్ , సీఐ శీను నాయక్ , ఎస్.ఐ ముత్తయ్య ,పర్యటకశాఖ అధికారులు, రెవెన్యూ , ఫైర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## భారీ బహిరంగ సభకు సిపిఐ శ్రేణులను సిద్ధం చేయండి

–60 రోజుల పాటు వాడవాడలా శతాబ్ది ఉత్సవ ప్రచారం

–సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : సిపిఐ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 26న జరిగే భారీ బహిరంగ సభకు సంబంధించి పార్టీ క్యాడర్ను సిద్ధం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు. ఖమ్మం నగరంలోని ప్రతి ఇంటికి శతాబ్ది ఉత్సవాల సందేశాన్ని అందించాలన్నారు. సిపిఐ నగర సమితి సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో నగర కార్యదర్శి ఎస్కే జానిమియా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ ప్రస్థానంలో అనేక పోరాట విజయాలు ఉన్నాయని వాటన్నింటిని నేటి తరానికి తెలియజేయాల్సి ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మహత్తర పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ వేదికగా నిలిచిందని నాటి సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటం నుంచి నిన్న మొన్నటి తెలంగాణ ఉద్యమం ఆ తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం వరకు కమ్యూనిసు పార్టీ ప్రజల పక్షాన –నిలిచిందన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రామ గ్రామాన సిపిఐ పోరాట గుర్తులు ఉన్నాయని యావత్ చరిత్రను నేటి తరానికి తెలియజేసే లక్ష్యంతో శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వంతో పాటు 40 దేశాల నుంచి విదేశీ కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరయ్యే ఈ సభ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని సురేష్ కోరారు. ఈ –సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ –సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్, తాటి నిర్మల, వరదా నర్సింహారావు, బోడా వీరన్న, సైదా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరుగట్ల డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేయండి.

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నేతలు.

ఫిర్యాదుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్.

బాధితులకు న్యాయం చేస్తానని హామీ.



అక్షర కలం/ సత్తుపల్లి:

సత్తుపల్లి నియోజకవర్గం, పెనుబల్లి మండలం, ఏరుగట్ల గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ నాయకులు గళమెత్తారు. శుక్రవారం ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి, జాయింట్ కలెక్టర్ పీ. శ్రీనివాస రెడ్డికి ఫిర్యాదు చేశారు. బీజేపీ బృందం విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించి, బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్రూమ్స్ కోసం ఎవరైతే తమ స్థలాలను ఇచ్చారో, ఆ 15 మందికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ డబుల్ బెడ్రూమ్స్ కేటాయిస్తామని తెలిపారు. మిగిలిన ఇళ్లు కూడా కేవలం అర్హులైన లబ్ధిదారులకే అందజేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, జిల్లాలో ఎక్కడైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు తేలితే, వాటిని వెంటనే రద్దుచేసి, అర్హులకు కేటాయిస్తామని కలెక్టర్ బీజేపీ బృందానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ఏరుగట్ల గ్రామస్తులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కూడా జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు కలెక్టర్ను ప్రత్యేకంగా కోరారు. ఇదే విషయంపై బీజేపీ నాయకులు జాతీయ స్థాయిలో కూడా ఫిర్యాదు చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచంద్ర రావుకి, జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ శ్రీ హుస్సేన్ నాయక్కి ఫిర్యాదు అందించగా, వారు ఇరువురు సానుకూలంగా స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు విజయరాజ్, మండల అధ్యక్షుడు బుర్ర నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరిణి వీరంరాజు, సుదర్శన్ మిశ్రా, మట్టా ప్రసాద్, పడిగల మధుసూదన్, పర్సా రాంబాబు, ఏరుగట్ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన

చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి

ప్రతి ఒక్కరు కార్డియో పల్మనరీ రిసెస్టర్స్ (సిపిఆర్) పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చిట్యాల మండల వైద్యాధికారి ఈసం వెంకటేశ్వర్లు అన్నారు. నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిట్యాల పీహెచ్సీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా హఠాత్తుగా గుండె నొప్పితో స్పృహ కోల్పోయిన వ్యక్తిని సిపిఆర్ ఏ విధంగా చేయవచో ప్రాక్టికల్ గా చేసి చూపించారు. టొబాకో మరియు టొబాకో ఉత్పత్తుల వినియోగంపై ఎదురయ్యే దుష్పరిణామాల గురించి తెలియజేశారు. పొగాకు దాని సంబంధిత ఉత్పత్తులపై పూర్తి గా నిషేధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే చిట్యాల పట్టణ కేంద్రంలోని ముత్యాలమ్మ గూడెంలో కాలనీలో టిబి నమూనా పరీక్షలను నిర్వహించారు. బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి రోగులకు మందులను అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నర్సింగరావు, సూపర్వైజర్ వెంకట రమణమ్మ, అనిల్, ఆరోగ్య కార్యకర్తలు సరళ, పుష్ప, మంగమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.



# దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ,

కాంగ్రెస్ కార్యకర్త తోళ్ల రాకేష్ పై దాడి జరిగినా పట్టించుకోని ముగ్గురు మంత్రులు..?

పోలీసుల ఎదుటే దాడి.. ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీస్ యంత్రాంగం

దాడి చేసిన వారు, దాడికి గురైన వ్యక్తి ని స్టేషన్లోని ఒకే సెల్ లో వేయడంపై పలు అనుమానాలు

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్



మాదిగ, తూరిగంటి అంజయ్య మాదిగ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు తోళ్ల రాకేష్ మాదిగ పై హత్య చేసేందుకు మూకుమ్మడి దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అండ్ హత్యాయత్నం కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తురుగంటి అంజయ్య మాదిగ లతో కలిసి మాదిగ మాట్లాడుతూ... అక్టోబర్ 12న ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఓటు చోరీ కార్యక్రమంలో భాగంగా వీడియోస్ కాలనీలో ర్యాలీలో ఉన్న తోళ్ళ రాకేష్ పై డోర్నకల్ కు చెందిన తాళ్లూరి గంగాధర్, చేకూరి శేఖర్, నున్నా రమణ, అభి మరి కొంతమంది కారులో వచ్చి ఒకేసారి రాకేష్ పై మూకుమ్మడిగా హత్య చేసేందుకు దాడి చేశారని పేర్కొన్నారు. దాడి చేసే సమయంలో పోలీస్ వారు వచ్చి స్టేషన్ కు తీసుకువెళ్లారని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లో దాడి చేసిన వారు దాడికి గురైన వ్యక్తి అందరినీ ఒకే సెల్ లో వేయడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. పోలీస్ స్టేషన్ సెల్ లో ఉన్నప్పుడు చంపుతామని బెదిరించారని తోళ్ల రాకేష్ ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడై ఉన్న రాకేష్ పై దాడి జరిగితే జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులలో ఎవరు స్పందించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు ఎవరూ పరామర్శించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. తోళ్ల రాకేష్ కేవలం మాదిగ కులానికి చెందిన వ్యక్తి కాబట్టే అతనిని కాంగ్రెస్ మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పట్టించుకోలేదని విమర్శించారు. తోళ్ళ రాకేష్ పై గతంలో ఎటువంటి గొడవలు కానీ కేసులు కానీ లేవని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు కాంగ్రెస్ మంత్రులు వెంటనే స్పందించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దాడి చేసిన వారు ఖమ్మం నగరంలో దర్జాగా తిరుగుతున్న పట్టించుకోవడంలేదని వారిని వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల రాకేష్ దాడి విషయాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గాజుల నరసింహారావు, నగర అధ్యక్షులు తూరిగంటి రాము, నాయకులు పాల్గొన్నారు.

## బంగారు పతకాలు సాధించాలి

ఐ టి డి ఏ, పి ఓ. బి. రాహుల్



అక్షర కలం /భద్రాచలం



క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పథకాలు సాధించి భద్రాచలం ఐటీడీఏ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నాడు దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో డివిజన్ స్థాయి గిరిజన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నచ్చిన క్రీడలలో పాల్గొని మీ భవిష్యత్తును బంగారు బాటలో పయనించేలా చేసుకోవాలని, క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఏ సహాయం కావాలన్నా తప్పనిసరిగా అందిస్తామని అన్నారు. క్రీడలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు మీలోని ప్రతిభను, నైపుణ్యాలను వెలికి తీసుకొని, ప్రతిరోజు చదువుతోపాటు మీరు కోరుకున్న క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తప్పనిసరిగా సాధన చేస్తూ ఉండాలని, మీరు అనుకున్న లక్ష్యం సాధించే వరకు విశ్రమించకూడదని అన్నారు. క్రీడలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు ఓటమి చెందినంత మాత్రాన నిరుత్సాహపడకూడదని తప్పనిసరిగా గెలవడానికి ప్రయత్నించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి టెన్నికాయిట్ మరియు వాలీబాల్ క్రీడలు ఆడి విద్యార్థులకు ఉత్సాహపరిచారు. ఈ డివిజన్ స్థాయి క్రీడలలో రెండు వందల యాభైమంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటున్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, సంబంధిత పీఈటీలు వారికి ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, పాఠశాల హెచ్ఎంలు సోమశేఖర్, నరసింహారావు, శ్రీనివాసరావు, క్రీడల సెక్రటరీ వసంత్, పీడీలు హరికృష్ణ, వెంకటేశ్వర్లు, జయ, పీఈటీలు వెంకటేశ్వర్లు, బాబురావు, పార్వతి, ఉపాధ్యాయులు హనుమంతు, లక్ష్మణరావు, సర్వేశ్వరరావు, రాజు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపటి బీసీ సంఘాల రాష్ట్ర బంద్ కు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు

అక్షర కలం /భద్రాచలం

రాష్ట్ర ప్రభుత్వం జీవోల పేరుతో బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేస్తుందని.. తక్షణమే బీసీలకు నలభై.రెండు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని. న్యాయస్థానాల ద్వారా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేపు జరిగే బీసీ సంఘాల తెలంగాణ రాష్ట్ర బంద్ కు... భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ భద్రాచలం మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలపడంతో పాటు బంద్ లో ప్రత్యక్షంగా పాల్గొని బీసీ ఉద్యమానికి అండగా ఉంటుందని మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్. మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచందర్ రావు తెలిపారు



## రేపు జరిగే "బిసి రాష్ట్ర బంద్" కు పి డి ఎస్ యు సంపూర్ణ మద్దతు....

కామ్రేడ్ బొల్గూరి కిరణ్ కుమార్ పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

అక్షర కలం /ప్రతినిధి :



స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 9 కు, ఎన్నికల నోటిఫికేషన్ కు రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ సంఘాలు రేపు 18-10-2025న తలపెట్టిన "బిసి రాష్ట్ర బందు" కు పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుంది. బందును విజయవంతం చేయాలని కోరుతుంది. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 9 పై, ఎన్నికల నోటిఫికేషన్ పై స్టే ఇవ్వడాన్ని అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. రేపటి బందుకు మద్దతునిస్తున్నారు. ఈ బందుకు అన్ని పార్టీలు అన్ని ప్రజా సంఘాలు మద్దతు తెలియజేస్తున్నాయి. అయినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరియు రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి దీనిపై స్పష్టతను ఇవ్వకుండా సంతకం చేయకుండా నిలుపుదల చేస్తున్నాయి. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్థానిక సంస్థలలో బిసి లకు 42% రిజర్వేషన్స్ జీవో పై గవర్నర్ సంతకం చేసి రాష్ట్రపతి కి పంపించి,పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదింపజేసి రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 9 లో చేర్చి సవరణ చేయాలి. రాష్ట్రపతి ఆమోద ముద్రతో ఆర్డినెన్స్ ఇవ్వాలి. దేశవ్యాప్తంగా దీన్ని అన్ని రాష్ట్రాలలో అమలు చేసేలా కేంద్ర బీజేపీ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. బీసీ రిజర్వేషన్స్ పై తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. దానికై రేపు జరిగే "బిసి రాష్ట్ర బంద్" కు అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, బుద్ధి జీవులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, వ్యాపార సంస్థలు, అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, సబ్బండ వర్గాల ప్రజలు కలిసి రావాలని తమ మద్దతు తెలియజేసి బందులో పాల్గొనాలని, బంద్ ను విజయవంతం చేయాలని కోరుతున్నాము.

## రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాల్సిందిగా బీసీలకు పిలుపు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

బీసీ రిజర్వేషన్స్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వతేదీన (శనివారం)జరుపతలపెట్టిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర సబ్బండ వర్గాలకు పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తామంటూ బీసీల ఓట్లు దండుకుని కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారన్నారు.కాంగ్రెస్ 140 ఏళ్ల చరిత్రంతా కూడా మోసపూరితం,ద్రోహపూరితం అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.ఉమ్మడి రాష్ట్రంలో అవకాశాలు ఉండి కూడా కాంగ్రెస్ పార్టీ ఏ బీసీ నాయకుడిని ముఖ్యమంత్రిని చేయకపోవడాన్ని ఆయన గుర్తు చేశారు.కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఆర్భాటంగా హామీలిచ్చి, మాయమాటలు చెప్పి బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు మొండి చెయ్యి చూపుతున్నారని కాంగ్రెస్ నేతల వైఖరిని ఆయన నిలదీశారు.పార్లమెంటులో చట్టం చేయడం, రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చడం ద్వారానే 42% రిజర్వేషన్స్ పెంపుదల సాధ్యమని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా చెబుతూ వస్తున్నదన్నారు.మంత్రివర్గంలో సముచిత స్థానం ఇవ్వకుండా,ఇచ్చిన హామీ మేరకు వార్షిక బడ్జెట్ లో 20వేల కోట్లు కేటాయించకుండా, రిజర్వేషన్స్ పెంచకుండా కాంగ్రెస్ పాలకులు చేస్తున్న మోసాన్ని సబ్బండ వర్గాలు గుర్తించాయని ఎంపీ వద్దిరాజు చెప్పారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో బీసీలకు అన్ని రంగాలలో సముచిత గౌరవం లభించిందన్నారు.తనతో పాటు మరో నలుగురు బీసీ నాయకులు కే.కేశవరావు,డీ.శ్రీనివాస్,బండా ప్రకాష్ ముదిరాజ్,బడుగుల లింగయ్య యాదవ్ లను పెద్దల సభ రాజ్యసభకు పంపి గౌరవించారని పేర్కొన్నారు.తెలంగాణ మొట్టమొదటి అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదనాచారి, కౌన్సిల్ ఛైర్మన్ గా స్వామి గౌడ్, ప్రస్తావించారు.



# పేదింటి ఆడపడుచుల కోసమే కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలు...- మంత్రి వాకిటి శ్రీహరి



**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17.**

పేదింటి ఆడపడుచుల పాలిట వరమని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మత్స్య పశుసంవర్ధక, క్రీడల, శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కృష్ణ మండలంలో ని హిందూపూర్ బశ్వేశ్వర కల్యాణ మంటపం లో శుక్రవారం కల్యాణ లక్ష్మీ, షాధీముబారక్ చెక్కలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్ డి ఓ కలిసి చెక్కుల పంపిణి చేశారు అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు అందరికీ సమాన న్యాయం చేయడం, నిరుపేదల కుటుంబాలు వెలుగులు నింపడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్నదని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు . ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, మహిళ లక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

# బీసీ రాష్ట్రవ్యాప్త బంద్ కు తెలంగాణ గంగపుత్ర సంఘం సంపూర్ణ మద్దతు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17:**

బీసీ జేఏసీ నిర్వహించే రాష్ట్రవ్యాప్త బంద్ కు తెలంగాణ గంగపుత్ర సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలంగాణ గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు నెన్నెల నర్సయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు నెన్నెల నర్సయ్య మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా బీసీ లకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనలో భాగంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సం నిర్వహించే బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘ అధ్యక్షులు దిటి మల్లయ్య ఆదేశాల మేరకు మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. ఏబిసిడిఈ వర్గీకరణలతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల కొరకు రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాలని తెలిపారు. ప్రకటించడానికి సహకరిస్తూనే రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది ఎవరని ప్రశ్నించారు. ఇప్పటికైనా అన్ని పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకొని 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ఏబిసిడిఈ వర్గీకరణతో స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు శాఖపురం భీమ్ సీన్, ఆరెందుల శ్రీనివాస్, ఆరెందుల రాజేశం, గాండ్ల రాజ్ కుమార్, ఇందారపు శివ, బోరే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పేట మాజీ ఎమ్మెల్యే.



**అక్షర కలం నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 17.**

హైద్రాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్ పరిధిలో, సంజయ్ నగర్ లోని 150 మరియు 196 బూత్ నంబర్ లలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బాగంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని , నారాయణపేటమాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్. రాజేందర్ రెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నారాయణపేట అధ్యక్షులు ఎస్ .రాజేందర్ రెడ్డి ధన్వాడ మండల నాయకులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆపన్న హస్తం

**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**

తనతో పాటు కలిసి చదువుకున్న తమ బాల్యమిత్రుడు వడ్డేపల్లి నరసింహ హటాత్ మరణానికి గురవడంతో స్పందించిన బాల్యమిత్రుడు శంకరాచారి అతని కుటుంబ సభ్యుల కు పది వేలు తక్షణ సాయం కింద అందజేశారు. ఈ సందర్భంగా తమతో పాటు 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన తమ చిన్ననాటి స్నేహితుడు వడ్డేపల్లి నరసింహ హఠాత్ మరణానికి గురవడం తమను ఎంతో కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అతని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు”

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,17.**

నారాయణపేట జిల్లా: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 13 నుండి 17 వరకు “సీపీఆర్ అవగాహన వారం”గా నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం %-% ప్రతి వ్యక్తికి గుండె ఆగిపోయిన సమయంలో తక్షణ స్పందన ఎలా ఇవ్వాలో తెలియజేయడం, ప్రాణరక్షణ శృంఖలాన్ని (%జష్ట్రుఱఅ శీట ాబతీజఱఙుశ్రీ%) ప్రారంభించేందుకు అవసరమైన దశలను నేర్పడం. సీపీఆర్ (కార్డియో ఫుల్ మోనరీ రిసెప్షన్స్) అనేది అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే కీలక ప్రక్రియ. గుండె ఆగిపోవడం లేదా శ్వాస ఆడకపోవడం వంటి సందర్భాల్లో సమయానికి సీపీఆర్ అందించడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడుకోవచ్చు అని, ఈరోజు నారాయణపేట జిల్లా 108 అంబులెన్స్ సిబ్బంది ద్వారా ఈరోజు నారాయణపేట లోని ప్రధాన అంబేద్కర్ చౌరస్తా వద్ద( ప్రజలకు, జర్నలిస్టులకు) మరియు ఆర్టీసీ బస్టాండ్ వద్ద( ప్రజలు మరియు ఆర్టీసీ సిబ్బందికి) మరియు చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు,



ఉపాధ్యాయులకు మరియు ప్రజలకు సిపిఆర్ పై అవగాహన మరియు సలహాలు సూచనలు చేశారు, నారాయణపేట జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర మరియు108 అంబులెన్స్ సిబ్బంది గుండె నొప్పితో బాధపడి సుహ తప్పిపోయిన వ్యక్తికి సిపిఆర్ ఎలా చేయాలని అనే అంశంపై ప్రజలకు వాళ్లకు క అర్థమయ్యే విధంగా ప్రజలకు వివరించారు అట్లాగే అత్యవసర సమయాల్లో 108 కి కాల్ చేయండి:వెంటనే అత్యవసర వైద్య సేవలకు (108 అంబులెన్స్) కాల్ చేసి సహాయం కోరండి. అంబులెన్స్ సహాయం వచ్చేంతవరకు వెంటనే మీరు వ్యక్తి శ్వాసని పరిశీలించండి:బాధితుడి ఛాతి కదులుతుందా, శ్వాస వినిపిస్తుందా చూడండి. శ్వాస లేకపోతే వెంటనే సీపీఆర్ ప్రారంభించండి.సహాయం వచ్చే వరకు కొనసాగించండి: వైద్య సిబ్బంది వచ్చే వరకు లేదా బాధితుడు కదలడం, శ్వాస తీసుకోవడం ప్రారంభించే వరకు సీపీఆర్ ఆపకండి. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర మాట్లాడుతూ “సీపీఆర్ నేర్చుకోవడం ప్రతి ఒక్కరికీ అవసరం. ఇది అత్యవసర పరిస్థితుల్లో ఎవరి ప్రాణాన్నైనా రక్షించగలదు.”“ప్రతి ఒక్కరూ సీపీఆర్ నేర్చుకుందాం ఒక నిమిషం లోపు స్పందిస్తే ఒక ప్రాణం కాపాడవచ్చు!” ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది, టెక్నీషియన్స్ అబ్దుల్ అసాద్, భీమ్ రెడ్డి,వెంకటేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**నాణ్యతతో వసతి గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

**ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా లక్ష్యం**

**నగరంలో త్రాగునీటి పనులకు**



**220 కోట్లు మంజూరు**

**ప్రజల అంగీకారంతోనే రోడ్డు వెడల్పు పనులు**



## ముస్తఫానగర్ బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శుక్రవారం స్థానిక ముస్తఫా నగర్ లో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ముస్తాఫా నగర్ లో బీసి వసతి గృహం కోసం నూతన భవన నిర్మాణానికి మూడు కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం నగరంలో పాతబడి కూలిపోయే స్థితిలో ఉన్న 3 సంక్షేమ హాస్టల్స్ నిర్మాణానికి ప్రభుత్వం మొత్తం 9 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ఈ హాస్టల్స్ నిర్మాణ పనులు పూర్తి నాణ్యతతో చేపట్టాలని, భవిష్యత్తులో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ప్రజల అంగీకారం ఉంటే బోనకల్ రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, మురికి కాల్వలలో వేయవద్దని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోకపోతే రోగాల బారిన పడి డబ్బులు అనవసరంగా ఆసుపత్రిలో ఖర్చు అవుతాయని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని త్వరలో త్రాగునీటి సౌకర్యం కల్పన కోసం మరో 220 కోట్లు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎక్కడ ఖమ్మంలో మంచినీటి సమస్య ఉండటానికి వీలు లేదని, ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగు నీరు అందాలని అన్నారు. మనం కష్టపడి సంపాదించిన డబ్బులు పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టాలని, అనవసరంగా ఆసుపత్రుల పాలు చేయవద్దని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, స్వామి నారాయణ స్కూల్ కూడా త్వరలో రాబోతున్నాయని అన్నారు. పేద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముఖ్యమంత్రి గురుకులాల్లో డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. నగరంలో రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరించాలని, పావలా నష్టపోతే ప్రజలకు రూపాయి వరకు పరిహారం అందిస్తూ ఆదుకుంటున్నామని మంత్రి తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డు వెడల్పు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలో వెడల్పు చేయాల్సిన రోడ్ల వివరాలు అందించాలని అన్నారు. భగవంతుని దయ, ప్రజల ఆశీర్వాదంతో ఖమ్మం జిల్లా పరిధిలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో తనకు భాగస్వామ్యం వహించే అవకాశం లభించిందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఖమ్మం నగరం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ రోజ్ లీన, కార్పొరేటర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇఇ లు రంజిత్, కృష్ణలాల్, మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని వైద్య చికిత్స కోసం ఎల్.ఓ.సి. అందించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి**

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇంటర్ విద్యార్థిని పి. శ్లోక వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయల ఎల్ఓసి అందజేశారు. ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని పి. శ్లోక ఐదేళ్లుగా ఎముకలకు వచ్చిన ట్యూమర్ కారణంగా ఇబ్బంది పడుతోందని, ఇప్పటికే ఎడమ చేయి తొలగించగా, వెన్నెముక సర్జరీ కూడా జరిగిందని తెలిపారు.ప్రస్తుతం ఊపిరితిత్తుల్లో కూడా ట్యూమర్ ఏర్పడిందని, తండ్రి కూడా లేకపోవడంతో, చికిత్స కోసం ఆర్థిక సాయం చేయాలంటూ మంత్రివర్యులు తుమ్మల ను శ్లోక కుటుంబ సభ్యులు ఆశ్రయించగా, ప్రభుత్వం ద్వారా ఒక లక్ష రూపాయలకు మంత్రి తుమ్మల ఎల్ఓసి ఇప్పించారు. కృత్రిమ చెయ్యి ఏర్పాటుతో పాటు, పై చదువుల విషయంలో సాయం చేస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ప్రస్తుతం శ్లోక ఖమ్మంలోని సాహితి ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతోంది.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, తదితరులు పాల్గొన్నారు..




# బంద్ ను జయప్రదం చేద్దాం

## -: మరికల్ మండల అఖిలపక్ష నాయకులు.

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17.**

మరికల్: తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించడం జరిగింది. అట్టి రిజర్వేషన్ బిల్లును హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే, రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్డ్ చేర్చితే 42శాతం బీసీ లకు రిజర్వేషన్ అమలుకు బీసీ జేఏసీ శనివారం (18వ తేదీ)నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుకు మరికల్ మండల కేంద్రం లో వ్యాపార సంస్థల ,దుకాణదారుల అసోసియేషన్, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం, హోటల్, వ్యాపారస్తులు ,దుకాణ సముదాయ అసోసియేషన్ లకు సంపూర్ణ మద్దతుగా స్వచ్ఛంద బంద్ ను జయప్రదం చేయాలని అఖిలపక్ష, బీసీ జేఏసీ నాయకులు మరికల్ పట్టణంలో,వ్యాపార



సముదాయాల దగ్గరకు వెళ్లి వారికి తెలపడం జరిగింది. అదేవిధంగా అఖిలపక్ష నాయకులు సమావేశం నిర్వహించి 18 న జరగబోయే బందుకు పూర్తి మద్దతు ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కాను గంటి నారాయణ, శెట్టి వీర బసంతయ్య, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లంబాడి తిరుపతయ్య, మరికల్ బిజెపి మండల అధ్యక్షులు వేణుగోపాల్, శివకుమార్, పోలమోని రమేష్, మల్లేష్, గొల్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి



**అక్షర కలం /ప్రతినిధి :**

స్థానిక సంస్థల్లో పాటు చట్ట సభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి వెంటనే తెలంగాణ గవర్నర్ బీసీ బిల్లును ఆమోదించాలిని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేసి తొమ్మిది షెడ్యూల్లో బిసి బిల్లు చేర్చి బీసీ బిల్లులకు చట్టబద్ధత చేసి ఉభయ సభలో ఆమోదించాలన్నారు. అక్టోబర్ 18 న బీసీలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్రం నందు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు కొత్తపల్లి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో, పాపారావు ఆదివాసి సంఘం అధ్యక్షులు, రమేష్, రాజు, చరణ్, అరుణ్, శివాజీ, రమేష్, నవీన్, శ్రీనివాస్, ప్రశాంత్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని నిర్మించడంలో ముందుండాలి

**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 17:**



సమాన అవకాశాలు కల్పించే సమాజాన్ని నిర్మించడంలో ప్రతి పౌరుడు ముందు ఉండాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది రాజలింగు మోతె తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ దారిద్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దారిద్ర్య నిర్మూలనకు ప్రభుత్వంతోపాటు ప్రతి పౌరుడి పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ఒక సమాజం మొత్తంగా అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరుడిగా చైతన్యవంతంగా వ్యవహరించాలన్నారు. సమాజంలో పేదలు, బలహీన వర్గాల ప్రజల పరిస్థితుల పట్ల సానుభూతి కలిగి ఉండాలని, తప్పుడు భావోద్వేగాల కుల, వర్గ, మత వివక్ష దృష్టితో కాకుండా మానవతా దృష్టితో చూడాలన్నారు. ప్రభుత్వ పథకాల గురించి తెలియజెప్పడం, వాటికి దరఖాస్తు చేయడంలో సహాయం చేయడం వంటివి చేయాలన్నారు. పేదలకు ప్రభుత్వ పథకాలు, ఉపకారాలు గురించి తెలియజేయాలని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. న్యాయంగా ఆదాయం చూపించడం, పన్నులు చెల్లించడం ద్వారా ప్రభుత్వానికి పథకాలకు నిధులు అందుతాయన్నారు. అవినీతి లేని వ్యవహారాలను ప్రతి పౌరుడు ప్రోత్సహించాలన్నారు. బాల కార్మికత్వం, వేతన దోపిడీ లాంటి అంశాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. సమాన అవకాశాలు కల్పించే సమాజాన్ని నిర్మించడంలో ముందుండాలని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సరైనవేనా? ప్రజల వద్దకు చేరుతున్నాయా? అనే విషయంలో పౌరుడు శ్రద్ధగా ఉండి, ఉత్తమ పాలనకు తోడ్పాటును ప్రతి పౌరుడు అందించినప్పుడు మాత్రమే సమాజంలో కొంతమేరకు దారిద్ర్యం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీబీఎస్ఎస్ నాయకులు కలవల సతీష్ కుమార్, బచ్చలి రాములు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట, అక్టోబర్ 17 అక్షర కలం ప్రతినిధి :**

సూర్యాపేట మండలంలోని గాంధీ నగర్, ఎల్కారం, రామచంద్రపురం గ్రామాలలో ప్రాథమిక సహకార సంఘం (పి ఎ సి ఎ స్ ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం





కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి గారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను, దళారులను నమ్మి అమ్మవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలన్నారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పిఏసీఎస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆకాశమే హద్దుగా కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని చెప్పిన అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొని ఆచరణాలోకి తీసుకొని రావాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్టోబర్ 17 (అక్షరకలం) ప్రతినిధి :**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమావేశం మందిరంలో మహిళా, శిశు, వికలాంగులు, వయో వృద్దులు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం-2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా సూర్యాపేట కు కొత్తగ వచ్చినప్పుడు అబార్షన్ చేయడం ద్వారా ఒక మహిళ మృతి చెందడం తెలిసి బాధ కలిగిందని చైతన్యవంతమైన సూర్యాపేట జిల్లాలో కూడా ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని ఆ రోజే సమాజంలో ఉన్న మహిళా సమస్యలను పరిష్కరించుటకు ఒక వ్యవస్థ రూపంలో దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలని






నిర్ణయం తీసుకొని 'బాలిక చైతన్యం ' పేరిట ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పోలీస్,వైద్య ఆరోగ్యశాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ద్వారా నెలలో నాలుగు వారాల్లో ఏదో ఒక రోజు విద్యార్థులకు సమాజంలో ఉన్న సమస్యలపై,పోషణ,భద్రత, సైబర్ నేరాలు, మహిళా సాధికారత, కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు, బాలికలు ధైర్యంగా ఉండాలని సమాజంలో జరుగుతున్న సంఘటనలు ఎదుర్కోవాలని సోషల్ మీడియాలో ఎవరో తెలియని ఆకతాయిల మాయ మాటలకు, ప్రలోభాలకు గురి చేసి ఫోటోలు తెప్పించుకొని వాటి మార్ఫింగ్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తూ మోసం చేస్తూ భయపెడుతున్నారని అలాంటి సమయంలో మహిళలు భయపడకుండా ధైర్యంగా షీ టీమ్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే మీ పేర్లు బయటికి రాకుండా గోప్యంగా ఉంచి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్య ద్వారానే ఏది తప్పు? ఏది ఒప్పు? అని తెలుసుకోవచ్చు అని విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు పొందవచ్చు అని జీవితంలో సామాజికంగా, ఆర్థికంగా స్థిరపడవచ్చు అని అన్నారు. గర్భంలోనే ఆడ శిశువులను గుర్తించి భృణ హత్యలు చేయడం చట్టరీత్యా నేరమని అలాంటి స్కానింగ్ సెంటర్ లపై పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం ఇప్పటికే కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లాలో అన్ని స్కానింగ్ సెంటర్లను వైద్య ఆరోగ్య అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని స్పష్టం చేశారు. తాను పాఠశాలలు సందర్శించినప్పుడు ఆడపిల్లల నోటుబుక్స్ చాలా చక్కగా రాస్తున్నారని ఇక్కడే వారి భవిష్యత్తు అర్థం అవుతుందని మహిళలు దేనిలో తక్కువ కాదని భవిష్యత్తులో ఏమి అవ్వాలో విద్యార్థి దశలోనే నిర్ణయం తీసుకోవాలని మనకి చాలా దారులు ఉంటాయని వాటిలో ఏ దారిలో వెళ్తే బాగుంటుందో పెద్దలు కుటుంబ సభ్యులు సలహాలు తీసుకొని తెలుసుకోవాలని సూచించారు. సమాజంలో ఉన్న పలు సమస్యలకు ఒకటే ఆయుధం విద్య అని విద్య ద్వారానే లింగ వివక్షత,భ్రూణ హత్యల నిర్మూలన లాంటి పలు మార్పులు తీసుకొని రావచ్చని అందుకే ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని ఒక కార్యాచరణ మొదలుపెట్టి వాటిని సాధించాలని ఈ సందర్భంగా సూచించారు. ఆరోగ్యం మంచిగా ఉంటేనే మంచి ఆలోచనలు వస్తాయి కాబట్టి మంచి పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని అన్నారు. చదువుకోకపోతే ఆలోచించే శక్తి ఉండదని, అభివృద్ధి ఆగిపోతుందని ఆదాయం కోల్పోతారని దీనితో సమస్యల్లోకి కూరుకొని పోతామని మహాత్మ జ్యోతిబాపూలే చెప్పిన మాటలు ఈసందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో గత సంవత్సరం ప్రభుత్వ స్కూల్లో 5200 మంది అడ్మిషన్స్ తీసుకుంటే 2025 -26 సంవత్సరంలో 10,000 మందికి పైగా అడ్మిషన్ పొందటం శుభపరిణామం అని ఇలాగే చదువు పై శ్రద్ద తీసుకోవటంతో బాటు విద్యార్థుల భవిష్యత్తుపై వారు సొంతంగా ప్రణాళికలు తీసుకునేలా చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మంచి ఆలోచనలు మనలో మెలిగితే మంచి ఆలోచనలే మాటలుగా మారుతాయని, మాటలే కార్యాచరణగా మొదలు అవుతాయని తద్వారా మంచి అలవాట్లు ఏర్పడి మంచి వ్యక్తిత్వం ఉన్న వారిగా తయారయి మంచి భవిష్యత్ ఉంటుందని మంచి అలవాటులే మంచి భవిష్యత్తును నిర్మిస్తాయని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ బాలికలు, మహిళలు రక్షణ కొరకు కృషి చేయాలని వారి సామర్థ్యాలు పెంచేందుకు సహకరించాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామరావు మాట్లాడుతూ సమాజంలో ఎదుర్కొంటున్న లింగ వివక్షత సమస్యను మొగ్గ దశలోనే నిర్మూలించాలని ఆకాశంలో,అవకాశాలలో నేడు మహిళలు సగభాగం ఉన్నారని అది విద్య ద్వారానే సాధ్యమైందని గ్రామీణ ప్రాంతాలలో మహిళలు విద్య లేకపోవడంతో ఏదైనా సంఘటన జరిగితే భయపడుతున్నారని ఆ సమస్య పట్టణ ప్రాంతంలో తక్కువ ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో యువతులు ఎక్కువగా ఆకర్షణకు గురవుతున్నారని తద్వారా విచక్షణ కోల్పోయి 25 సంవత్సరాలు కంటికి రెప్పలా చూసుకున్న తల్లిదండ్రుల ప్రేమను మర్చిపోయి ఎవరో తెలియని వ్యక్తుల ప్రలోబాలకు గురి అయి భవిష్యత్తును ఆగం చేసుకుంటున్నారని మనల్ని మనం హద్దులో పెట్టుకోని అలాంటి వాటినుండి దూరంగా పెట్టి చదువు పై శ్రద్ధ పెట్టాలని సూచించారు. వివిధ రంగాల్లో మహిళలు విజయం సాధించారని ఇటీవల 2024 లో ఐపీఎస్ లకు ఎన్నికైన వారిలో 35.5 శాతం (62 మంది ) అలాగే మెడిసిన్ కోర్సు చేసే వాళ్ళు 66.6 శాతం మహిళలు ఉన్నారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని చదువుపై శ్రద్ధ పెట్టాలని ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని వాటిని



సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. పాఠశాలలో విద్యార్థినిలు ఆత్మ రక్షణ పొందుటకు మార్షల్ ఆర్ట్స్ అలాగే ఎవరితో ఎలా ప్రవర్తించాలో నేర్పించాలని సూచించారు మహిళలు,విద్యార్థినిలకు ఏమైనా సమస్యలు ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కాల్ చేసి మీ సమస్యను చెప్పితే మీ వివరాలు గోప్యంగా ఉంచి సమస్య పరిష్కరించడం జరుగుతుందని అట్టి టోల్ ఫ్రీ నెంబర్ అన్ని పాఠశాలలో ప్రదర్శించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. అంతకుముందు కేజీబీవీ చివ్వేంల విద్యార్థులు మహిళల జీవితం కళ్ళకు కట్టేలా కళా ప్రదర్శన చేసి చూపించారు. రుద్రమదేవి,కలెక్టర్, పోలీస్, డాక్టర్, రైతు, టీచర్ లాంటి వేషధారణలు ఆకటుకున్నాయి. పోలీసు బృందం వారు మహిళలు,బాలికల రక్షణ, చదువు గొప్పతనం పై పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. డిడబ్ల్యుఓ నరసింహారావు,సి డబ్ల్యూ సి చైర్మన్ రమణ రావు,డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, షి టీమ్స్ పోలీస్ స్టేషన్ ఎస్ హేచ్ ఓ నీలిమ, జీ సి డి ఓ పూలన్ మాట్లాడారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు తన్నీరు, గంగుల

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే మాణిక్ రావు,ఎమ్మెల్సీ నవీన్




కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగయ్య తదితరులు హాజరయ్యారు.



# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో బాగంగా రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం.. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్.

**నల్లగొండ, అక్టోబర్ 17 (అక్షర కలం) ప్రతినిధి :**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీసు ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని నల్లగొండ జిల్లాలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు "ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్" కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. పోలీస్ ఫ్లాగ్ డే/ పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21 నుంచి 31 వరకు నిర్వహించనున్న వారోత్సవాలలో భాగంగా "అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే" అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పుటి వరకు తీసిన 3-ఫోటోలు, తక్కువ నిడివి (3-నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ మాత్రమే ఈ పోటీల నామినేషన్లకు పంపించాల్సి వుంటుంది. షార్ట్ ఫిలిమ్స్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ 3-ఫోటోలను పెన్ డ్రైవ్లో సాఫ్ట్ కాపీ ని రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 23 వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐటీ కోర్ సెక్షన్ విభాగంలో అందజేయాలని కోరారు.

## ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకున్న చౌటుప్పల్ మున్సిపాలిటీ వాసులకు తిరిగి కంటి పరీక్షల నిర్వహణ

**చౌటుప్పల్ అక్టోబర్ 17 (అక్షర కలం) ప్రతినిధి :**

సెప్టెంబర్ 21న, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.. ఈ శిబిరం లో 829 మందికి పరీక్షలు నిర్వహించగా... 115 మంది ఆపరేషన్ లకు ఎంపికయ్యారు వీరిలో 91 మంది ని హాస్పటల్ కి తీసుకెళ్లగా వారిలో 82 మందికి ఆపరేషన్ నిర్వహించారు...సెప్టెంబర్ 21 న కంటి ఆపరేషన్ లు చేయించుకున్న వారికి ఈరోజు చౌటుప్పల్ పట్టణం లోని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి క్యాంపు కార్యలయం లో కంటి డాక్టర్లు రివ్యూ క్యాంపు నిర్వహించారు.. ఆపరేషన్ చేయించుకున్న తర్వాత కంటి పనితీరు ఎలా ఉందో పరీక్షించి సూచనలు సలహాలు ఇచ్చారు...



# మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏఐసీసీ పరిశీలకులు బిశ్వరంజన్ మహంతి



**నల్లగొండ అక్టోబర్ 17 (అక్షర కలం) ప్రతినిధి :**



నల్గొండ డిసిసి అధ్యక్షుడి ఎంపికలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో అభిప్రాయ సేకరణ చేస్తున్న ఏఐసిసి మాజీ జనరల్ సెక్రటరీ,నల్గొండ పరిశీలకులు బిశ్వరంజన్ మహంతి శుక్రవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా గారికలిశారు.ఈ సందర్భంగా మంత్రి ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించారు.ఈ సందర్భంగా పలు రాజకీయ సమీకరణలు, క్షేత్రస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలు, పలు అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో మరోసారి భగ్గుమన్న వర్గ విబేధాలు



**కరీంనగర్, అక్టోబర్ 17 ( అక్షర కలం ):**

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు తాళం వేసిన నాయకులు..కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలోఅభిప్రాయ సేకరణకు వచ్చిన నాయకుల ముందు బాహాబహికి దిగిన కార్యకర్తలుపార్టీలో ఎప్పటి నుండో పనిచేసిన వారికి పదవులు ఇవ్వాలని ఆందోళనలుఆందోళన చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను కార్యాలయం లోపలికి రాకుండా తాళం వేసిన ఇతర నాయకులుదీంతో లోపల ఉన్న దొంగలు బైటకి రావాలి అంటూ నిరసన తెలిపిన కార్యకర్తలు....

# వ్యాపారము తో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజలింగం ఫైనాన్స్ చేస్తున్న సేవలు అభినందనీయం రిటైర్డ్ అదనపు ఎస్పీ పల్లె ప్రభాకర్ రెడ్డి



**నల్లగొండ అక్టోబర్ 17 అక్షర కలం ప్రతినిధి :**

.శ్రీ రాజా లింగం ఫైనాన్స్ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదానం, వస్త్ర దానం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యాపార రంగమే కాకుండా చలివేంద్రాలు, అన్నదానాలు, వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, నల్లగొండ ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షుడు రమణ, లయన్స్ క్లబ్ గవర్నర్ రేపాల మదన్మోహన్, మాజీ గవర్నర్ లు తీగల మోహన్రావు, నేతి రఘుపతి, డాక్టర్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో 72 గంటల్లో ధాన్యం అమ్మిన డబ్బులు జమ

## రైతులు సన్నధాన్యాన్ని పండించాలి .

## రాష్ట్రంలో అత్యధిక ధాన్యం పండించే జిల్లాలలో నల్గొండ 2 వది

## - రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**తిప్పర్తి, అక్టోబర్ 17 (అక్షర కలం) ప్రతినిధి :**

శుక్రవారం అయన నల్గొండ జిల్లా ,తిప్పర్తి మండలం,



కంకణాలపల్లి ,అంతాయ గూడెం, మామిడాలపల్లి గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేగాక కంకణాలపల్లి లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తిప్పర్తి మండల కేంద్రంలో దాన్యాన్ని తరలించే లారీలను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో సంతోషాన్ని చూడడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అందుకే ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు చెల్లించేందుకుగాను 25వేల కోట్ల రూపాయలను క్యాబినెట్ కేటాయించినట్లు వెల్లడించారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బుల కోసం నిరీక్షించాల్సిన అవసరం లేదని, 72 గంటల్లో వారి ఖాతాలలో జమ చేస్తామని, ఒకవేళ డబ్బులు జమ కాకుంటే తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా అత్యధికంగా ధాన్యం పండించే రెండవ జిల్లాగా నిలిచిందని, అయితే రైతులు సన్న ధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, ఈ దిశగా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ధనవంతుల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పెదలందరికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నదని, అందువల్ల సన్నబియాని ఎక్కువగా పండించాలన్నారు. నిజామాబాద్ జిల్లాలో 75% సన్న బియ్యం పండిస్తున్నారని, అందువల్ల నల్గొండ జిల్లాలో సైతం సన్నబియ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, ఇందులో భాగంగా ఆర్ అండ్ బి శాఖ ద్వారా 6600 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టామని,4500 కోట్ల రూపాయలకు ఇటీవలే క్యాబినెట్ అనుమతి తీసుకున్నామని త్వరలోనే టెండర్లు పిలిచి జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్లు,గ్రామాల నుండి మండలాలకు సింగిల్ రహదారి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఇందుకు క్యాబినేట్ కూడ అనుమతించడం జరిగిందని ఆయన వెల్లడించారు. రహదారి, రవాణా సౌకర్యం బాగున్నప్పుడే రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెట్ కు తీసుకు వెళ్ళేందుకు వీలు కలుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు 7 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని, 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని ,గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలో దాన్యం లారీలకు జండా ఊపి ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం మిల్లులు తరలించడం, ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,ఇందుకుగాను ట్రాన్స్పోర్ట్ యజమానులు, లారీల యజమానులు సహకరించాలని, నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు లారీల ద్వారా తరలి



ంచాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఇలా మాట్లాడారు.అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి , డి ఎస్ ఓ వెంకటేష్,పౌర సరఫరాల డి ఎం గోపికృష్ణ ,డి సి ఓ పత్యానాయక్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, పాశం రాంరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు



**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 17:**




పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడానికి శుక్రవారం ముందస్తు దీపావళి పండుగ సంబరాలు నిర్వహించారు. విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు ముగ్గులు వేసి, దీపాలను అలంకరణ చేసి, లక్ష్మీ దేవత కు పూజలు చేశారు. అనంతరం విద్యార్థినీలు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం రమేష్ మాట్లాడుతూ, దీపావళి టపాకాయలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. దీపావళి పండగ ప్రాముఖ్యత ను విద్యార్థుల కు తెలియజేస్తూ, నరకాసురుడు వధించబడిన సందర్భంగా ఆనందంతో ప్రజలు ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. చీకటిని పారద్రోలడానికి దీపాలు వెలిగిస్తారని, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకుంటారని అన్నారు. లక్ష్మీ దేవిని పూజించి, ఇంటిని, ముఖ్యంగా ప్రవేశ ద్వారాలను రంగురంగుల ముగ్గులు, దీపాలతో అలంకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, సి బ్యాచ్ ఇన్చార్జి లావణ్య, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జి నూకల.సునీతా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా బీసీ బందును జయప్రదం చేయండి:పిడిగం నాగయ్యముదిరాజ్

**తిరుమలగిరి సాగర్, (అక్షర కలం) ప్రతినిధి :**



తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు బిఆర్ఎస్ తిరుమలగిరి (సాగర్) మండల పార్టీ అధ్యక్షులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుటకు రేపు(అక్టోబర్ 18వ తేదీన)తిరుమలగిరి మండల కేంద్రంలో తలపెట్టబోయే బీసీ బందును రాజకీయాలకు అతీతంగా మద్దతు ప్రకటించాలని పిడిగం నాగయ్య ముదిరాజ్ కోరారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని తెలిపారు.రేపటి బంద్ కు అన్ని కుల,ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని బీసీ శ్రేణులు స్వచ్ఛందంగా రేపు ఉదయం 8 గంటలకు తిరుమలగిరి మండల కేంద్రానికి చేరుకొని బంద్ జయప్రదం చేయాలని,అదే విధంగా దయచేసి స్థానిక వాణిజ్య వ్యాపార వర్గాలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా రేపు జరగబోయే బంద్ కు సహకరించాలని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17:**

మంచిర్యాల, అక్టోబర్ 17 : నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి, షెట్ పల్లి గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఏఈ కాంసాని లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిరుపేదలకు అందించిన



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బేస్ మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని వేలాల గ్రామంలో గల ఇసుక రీచ్ ప్రాంతాన్ని పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఇసుకను తీయాలని, ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణాలకు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ముందుగా ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955